# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 23 జనవరి 2024 | 16 పేజీలు


## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు



2లో...

# ఘనంగా బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అత్యంత భక్తిశ్రద్ధలతో.. యావత్తు భారత ప్రజలు అయోధ్యలోని శ్రీరాముని కుంభాభిషేకం, విగ్రహా ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించిన ఈ పర్వదినాన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో శ్రీ సీతరామచంద్రస్వామి కళ్యాణమహోత్సవాన్ని వేద బ్రాహ్మణులు శాస్రోక్తంగా వేద మంత్రాలు వల్లిస్తూ, కమనీయం, కడురమణీయంగా.. కన్నుల పండుగగా నిర్వహించారు.

హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో... సీతరామచంద్రస్వామి కళ్యాణోత్సవం

కమనీయం.. కడురమణీయం



8 లో..

## పనులు పూర్తి.. బిల్లులు నాస్తి



2లో...

- మూలకు పడ్డ మన బడి - మన ఊరు పథకం
- బావుసాయిపేటలో పూర్తైనా నిర్మాణం పనులు
- అప్పులపాలయైనా కాంట్రాక్టర్
- యేడాదిగా బిల్లుల కోసం ఎదురుచూపులు
- ఎవ్వరికి మొర పెట్టుకోని పట్టించుకోని వైనం
- బిల్లులు రాకపోతే ఆత్మహత్యే శరణ్యమంటున్న బాధితుడు
- రూ.16 లక్షల బిల్లులు పెండింగ్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణలో గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికన చేసిన పలు అభివృద్ధి పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్‌లు రోడ్డున పడ్డారు.

ప్రజావాణి అర్జీలకు గుణాత్మకమైన

## పరిష్కారం చూపాలి


2లో...

- టైం బౌండ్‌లో ఫిర్యాదులు, వినతులు పరిష్కరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రజావాణి అర్జీకు గుణాత్మక పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అధికారులను ఆదేశించారు.

## ఆగని అక్రమ మట్టి దందా



2లో...

- ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు
- రాత్రి 9గంటల నుంచి ఉదయం 5గంటల వరకు యథేచ్ఛగా మట్టి తవ్వకాలు
- సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- గత కొన్ని నెలల నుంచి ప్రొక్లైన్‌తో మట్టి తవ్వకాలు
- కోట్ల సంపద దోచుకుంటున్న అక్రమార్కులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని బోడగుట్ట కన్నాల, గౌరెడ్డిపేట్, కాసుపల్లి, కాట్నపల్లి, తురకల మద్దికుంట, ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవ్‌పల్లి, కురుమపల్లి గ్రామ పంచాయతీలో ఎయిర్పోర్ట్ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 301లో గత నెలల నుంచి రాత్రి వేళల్లో ప్రొక్లైన్‌తో పెద్ద ఎత్తున లారీ టిప్పర్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అక్రమ మట్టి రవాణా తరలిస్తున్నట్లు వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పనులు పూర్తి.. బిల్లులు నాస్తి

మొదటి పేజీ తరువాయి..

మన బడి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, కరెంట్ సౌకర్యం, డైనింగ్ హాలు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, కరెంట్ సౌకర్యం, గదులు ముందు ఫ్లోరింగ్, నీటి సంపు నిర్మాణం లాంటివి పనుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించింది. దీంతో ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు త్వరగతిని పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఒత్తిడి తీసుకవచ్చారు. కాగా కొన్ని పాఠశాలల్లో అసంపూర్తిగా పనులు ఉన్నప్పటికి, మరికొన్ని పాఠశాలల్లో నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి. కానీ యేడాదిగా చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు రోడ్డున పడ్డారు. అందులో భాగంగా కోనరావుపేట మండలంలో బావుసాయిపేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మన బడి-మన ఊరు కార్యక్రమంలో రూ.19 లక్షల నిధులు పలు అభివృద్ధి పనులకు కేటాయించింది. ఈ పనులు దక్కించుకున్న ప్రస్తుత ఎస్ఎంసీ చైర్మన్ ప్రభాకర్ పాఠశాలలో పనులు పూర్తి చేశారు. డైనింగ్ హాల్, నీటి సంపు, ఫ్లోరింగ్, తరగతి గదుల్లో కరెంట్ సౌకర్యం, ఫ్యాన్ల ఏర్పాటు చేశారు. ఈ పనులన్నీ గత యేడాది పూర్తి చేశారు. కేవలం రూ.2.80 లక్షల నిధులు మాత్రమే విడుదల చేయగా, మిగితా రూ.16.20 లక్షల నిధులు రావాల్సి ఉన్నాయి. సదరు కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లులకు కోసం నెలల తరబడి ఆఫీస్‌ల, అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకునే వారే కరువయ్యారు. అప్పులు చేసి, పాఠశాలలో అభివృద్ధి పనులు చేపడితే, బిల్లులు రాక, చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని బాధితుడు వాపోయాడు. యేడాదిగా బిల్లులు రాకపోవడమే కాకుండా, వస్తయనే నమ్మకం లేదనీ, బిల్లులు చెల్లించకపోతే తమకు చావే శరణ్యమేనని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు



స్పందించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

### అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం
### -ప్రభాకర్, కాంట్రాక్టర్ బావుసాయిపేట



ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేసి, యేడాది అవుతున్న ఇప్పటి వరకు బిల్లులు రావడం లేదు. ప్రభుత్వం మారడంతో బిల్లులు అందక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం. అధికారులు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన పట్టించుకుంటలేరు. ఇలాగే బిల్లులు మంజూరు చేయడంలో అలస్యం చేస్తే, ఆత్మహత్యే శరణ్యం. మా గోసను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసి, తమ కుటుంబం వీధిన పడకుండా చూడాలి.







# ఆగని అక్రమ మట్టి దందా

మొదటి పేజీ తరువాయి..





ఇట్టి అక్రమ మట్టి తరలింపుపై పలు మార్లు పెద్దపల్లి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, కార్యాలయం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం పట్ల జిల్లాలో పెద్ద ఎత్తున సర్వత్రా విమర్శలకు తావునిస్తుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెచ్చు మీరుతోందని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో గృహ నిర్మాణాలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు ఏర్పాటు చేయడంతో గృహ అవసరాలకు, వెంచర్ల మట్టి రోడ్ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అవసరం ఉండటంతో మట్టి వ్యాపారులు ఇదే అదునుగా భావించి, ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్ట చెప్పడంతో మట్టి వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం మైనింగ్ ఏడి వద్ద నుంచి రాయల్టీ అనుమతి పొంది ఉదయం వేళల్లో పనులు కొనసాగించాలి. వాహనాలకు విధిగా వే బిల్లులు ఉండాలి. కానీ మట్టి దొంగలు రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు వందలాది లారీలు, ట్రాక్టర్లతో ఎలాంటి వే బిల్లులు, అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆదాయం కొల్లగొడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో మట్టి మాఫియా వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ప్రొక్లైన్, లారీ, టిప్పర్లు సీజ్ చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీజేపీ గుండాల పిరికిపంద చర్య

ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :

రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపై బీజేపీ గుండాల దాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు వి హన్మంతరావు సోమవారం విమర్శించారు. జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ ఆధ్వర్యంలో బీజేపీ చర్యలకు నిరసనగా రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్‌లు మాట్లాడుతూ... ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారని, బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తూ... రాహుల్‌గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా హ్యాపీ వర్ణించారు. ఈ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని దర్గా చౌక్ నుండి జడ్పీ సెంటర్‌లోని డీఆర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన నిర్వహించారు. నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐఎన్‌టీయూసీ సేవాదళ్, కిసాన్, మైనార్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, గౌస్, శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు, పీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెళ్ళి వెంకన్న, కొంటెముక్కల నాగేశ్వరరావు, ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ జోహారా ముక్తార్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు గుణాత్మకమైన పరిష్కారం చూపాలి





మొదటి పేజీ తరువాయి..

సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్‌లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టైం బౌండ్‌లో ప్రజా ఫిర్యాదులు, వినతులను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి 16 దరఖాస్తులు వచ్చాయని ఇందులో రెవెన్యూ 8, జిల్లా పంచాయితీ అధికారికి 4, పౌర సరఫరాల శాఖకు, లీడ్ బ్యాంక్ మేనేజర్ , సెస్ కార్యాలయానికి, జిల్లా సంక్షేమ అధికారికి ఒక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

**హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు 78 అర్జీలు...** హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 78 మంది అర్జీలు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. పరిష్కారానికి వాటిని జిల్లా కలెక్టరేట్‌కు ఉన్నాతాధికారులు పంపించారని తెలిపారు. ఆయా దరఖాస్తులను ఇప్పటికే సంబంధిత జిల్లా అధికారులకు పంపించామని అధికారులు వాటిని రెండు రోజుల్లో పరిష్కరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు
# పకడ్బందీ ఏర్పాట్లు
### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు వివిధ శాఖల ద్వారా ఆకర్షణీయమైన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో అత్యుత్తమసేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించాలని నిర్ణయించామని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు జనవరి 24లోగా సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో పెద్ద బృందాలతో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సిహెచ్.మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈవో కి ఫిర్యాదు చేసిన టిపిటిఎఫ్ ఫెడరేషన్



కమలాపూర్, ప్రభాత వార్త: పాఠశాలకు రాకుండా ఎక్కువ వేతనం తీసుకుంటున్న ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులపై దురుసుగా ప్రవర్తించడం తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కమలాపూర్ మండల ఎంఈవో రామ్ కిషన్ రాజు కి, టిపిటిఎఫ్ ఫెడరేషన్ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగింది. కమలాపూర్ మండలం భీంపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న జె. విజయ, ఎస్జిటి, ఉపాధ్యాయురాలు, పాఠశాలకు రాకుండా, పాఠశాలకు హజరైన రోజుల కంటే ఎక్కువ రోజులు హజరు రిజిస్టర్ లో సంతకాలు పెడుతూ సీఎల్ లను, డిసిఎల్ గా, ఓసిఎల్ లను సీఈ లుగా హజరు రిజిస్టర్లు దిద్దుకుంటున్నారు. పాఠశాలకు హజరైనా రోజులకంటే ఎక్కువ రోజులు పొందడం జరిగింది. దీనితో ఎక్కువ రోజుల వేతనం తీసుకోవడం జరిగింది. సంబంధిత డిడివో స్కూల్ కాంప్లెక్స్ ఉప్పల్ హెడ్మాస్టర్ సెలవుల ప్రొసిడింగ్‌లు లేకుండా సఫిక్స్, ప్రిఫిక్స్ పేరుతో సర్వీస్ రిజిస్టర్‌లో ఎంట్రీ చేయకుండానే విజయకు అదనపు వేతనాన్ని చెల్లించారు. ఎక్కువ వేతనం తీసుకున్న విషయంపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులతో బిరుసుగా ప్రవర్తిస్తూ సెల్‌ఫోన్ తో వీడియోలు తీస్తూ భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. విజయ పాఠశాలకు హజరుకాని రోజులకు వేతన బిల్లులు చేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినటువంటి వేతన డ్రాయింగ్ ఆఫీసర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈవో కి ఫెడరేషన్ పక్షాన మనవి చేశారు.

# గ్రామంలో అక్రమ లే అవుట్లు


**అనుమతి లేకుండా తీసుకోకుండా యథేచ్ఛగా ప్లాట్లు**
**హద్దులను తొలగిస్తున్న ఎంపివో, పంచాయతీ కార్యదర్శి**

కొడిమ్యాల, ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా లే అవుట్లు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. వివరాలకు వెళితే అప్పారావుపేట గ్రామంలో చెప్యాల ఎక్స్ రోడ్డు నుంచి దొంగలమర్రి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 397/ఈలో 15 రోజుల క్రితం లే అవుట్లు ఏర్పాటు చేసి దర్జాగా ప్లాట్లు విక్రయిస్తున్నారు. విషయం తెలుసుకున్న టిఎల్‌పిటి శంకరయ్య, ఎంపివో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శ్రవంతి, సోమవారం లే అవుట్ వద్దకు వెళ్లి హద్దులను తొలగించారు. ఏకంగా ప్లాట్లు విక్రయించడంతో పాటు విక్రేతలు సైతం చేపట్టారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి స్రవంతిని వివరణ కోరగా, ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఇటీవల విక్రయాలు నిలిపి వేయాలని పలుమార్లు ఆదేశాలిచ్చామని చెప్పారు.



## కుటుంబ సమేతంగా శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణరావు

ఓదెల, ప్రభాత వార్త: పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ ధర్మకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య, అర్చక బృందం, ఒగ్గు పూజారుల ఆలయ లాంఛనాలతో ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు వేద వాయిద్యాలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మొదట గణపతి పూజ శ్రీ మల్లిఖార్జున స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ డైరెక్టర్లు, ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ... ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతు సహాయ సహాయకారాలు అందించి అభివృద్ధికి కృషి చేస్తానని వారన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, గోపు లావణ్య నారాయణ రెడ్డి, రాగిడి రవీందర్ రెడ్డి, సర్పంచులు అంకం రమేష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ ధర్మకర్తలు బత్తుల రమేష్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విజయ రమణ రావుకు ఘన స్వాగతం



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల కేంద్రానికి వచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు నాయకులు, గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓదెల గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణరావుకు స్వాగతం పలికి వారికి శాలువాలతో సన్మానించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఎత్తు బంగారాన్ని మహిళలు పంచిపెట్టారు. అదే విధంగా లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఓదెల మండలంలో ఇంత భారీ మెజార్టీ రావడం ఆశ్చర్యాన్ని కలిగించిందని అలాగే ఓదెల గ్రామంలో 2000 పై చిలుక మెజార్టీ రావడం గ్రామ ప్రజలకు నేను ఎంతగానో రుణపడి ఉంటానని అదే విధంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేయటానికి నా వంతు కృషి చేస్తానని, మీకు ఎప్పటికి అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి, మాజీ ఎంపిటిసిలు బోడకుంట రాజేశ్వరి రాజన్న, బోడకుంట శంకర్, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, ఎంపిటిసిలు గోపు లావణ్య నారాయణ రెడ్డి, రాగిడి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి ఆత్మహత్య



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని చాకుంట గ్రామానికి చెందిన పెద్ది బీరయ్య (26) పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. ఈనెల 19న చాకుంట గ్రామంలో ఆయన ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతూ పురుగుల మందు సేవించగా చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. ఈనెల 21న హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. పెద్ది రాజమల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి క్రింద పడి వ్యక్తి మృతి



పెగడపల్లి - ప్రభాతవార్త : మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన సిలువేరు తిరుపతి (43) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి క్రిందపడి మృతి చెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సిలువేరు తిరుపతి తన ట్రాక్టర్‌తో సోమవారం పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి క్రిందపడగా బలమైన గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడాని తెలిపారు. మృతుడి భార్య అంజలి పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత.... కేసు నమోదు..

**అక్రమ ఇసుక నిల్వ స్వాధీనం**



వీణవంక, ప్రభాతవార్త: వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన ఎలకపల్లి రాజయ్య తన ట్రాక్టర్ ద్వారా అదే గ్రామానికి చెందిన మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా సోమవారం రామకృష్ణాపూర్ గ్రామం వద్ద పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు. వీణవంక మండలం కొండపాక గ్రామ మానేరు వైపు పోలీసులు గస్తి తిరుగుతుండగా సుమారు 15 ట్రాక్టర్ల నిల్వ గల ఇసుక కనిపించడంతో దీనిపై గ్రామంలో విచారించగా ముందుకు రాకపోవడంతో ఆ నిల్వను స్వాధీన పరుచుకుని తహశీల్దార్ తిరుమల రావు కు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

## హిందువుల దశాబ్దాల కల సాకారమైంది

**బీజేపీ గిరిజన మోర్చా జనరల్ సెక్రటరీ... జాటోత్ మోహన్**

ఖమ్మం,జనవరి 22, ప్రభాతవార్త : అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టతో హిందువుల 500ల ఏళ్ళ కల సాకారం అవ్వడం పట్ల బీజేపీ పార్టీ బీజేపీ గిరిజన మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ జాటోత్ మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడైనా రాముని జన్మ జరిగిందో... అక్కడే ఆలయ నిర్మాణానికి విగ్రహ ప్రతిష్టకు కృషి చేసిన ప్రధాన మంత్రి మోడీకి హిందువుల పక్షాన దన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది బలిదానాలు ఎన్నో ఏళ్ళ నాయపోరాటం తర్వాత హిందువుల కల సాకారం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యావత్ హిందుల నిరీక్షణ ఫలించడం పట్ల ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

# అంబరాన్నంటిన శ్రీరాముని ప్రాణప్రతిష్ట సంబురాలు



కోరుట్ల, ప్రభాతవార్త

5వందల సంవత్సరాల కళ నెరవేరుతూ అయోధ్య పట్టణంలో శ్రీరామునికి ప్రాణ ప్రతిష్ట చేసిన సందర్భంగా కోరుట్లలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని శ్రీరామానేంజయస్వామి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. శ్రీరాముని దర్శనానికై ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. ఆలయ నిర్వాహకులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని కల్లూర్‌రోడ్ హన్మాన్, జాతీయ రహదారి హన్మాన్, వేములవాడ రోడ్‌లోని హన్మాన్, రాంనగర్‌లోని హన్మాన్ ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించగా, భక్తులకు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక నిర్వహించుకున్నారు. పట్టణంలోని జైహన్మాన్ దీక్షాసేవాసమితి ఆధ్వర్యంలో అయిలాపూర్ ఝరోడ్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి సాయిరాంపుర శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి, స్వామివారికి గజమాల సమర్పించారు. పట్టణంలోని వాసవీ కళ్యాణ మండలం నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులతో పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : అయోధ్య శ్రీరామమందిరం ఆలయం శ్రీబాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మండలంలోని దూలూర్, సిరికొండ, చింతకుంట గ్రామాల్లోని శ్రీరాముల, శ్రీరాజేశ్వర, పంచముఖ ఆంజనేయ, మల్లికార్జున స్వామి వారి ఆలయాలతో పాటూ పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పలు పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆలయాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## అలయల్లో ప్రత్యేక పూజలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య శ్రీరామ మందిర ప్రారంభం,బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపస మహోత్సవం సందర్భంగా సర్పారాజ్‌పూర్,ధర్మారం,అయిలాపూర్,వెంకటాపూర్ శ్రీసీతరామ ఆలయంలో అభిషేకం, హోమం,విషేష పూలు చేశారు. ఎంపీపీ తోట నారాయణ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.యూసుఫ్‌నగర్ గ్రామంలో శివాలయం నుండి పల్లకిలో శ్రీ రాముల వారిని గ్రామంలో ఊరేగించారు.మండలంలోని అయా గ్రామాల సర్పంచులు అలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.పలు గ్రామాలల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు,పీఎసీఎస్ చైర్మెన్లు,భక్తులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత పుస్తకాలు పంపిణీ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామ మందిర ప్రారంభం,బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపస మహోత్సవం సందర్భంగా మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో అభయనేంజయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నాగులపెల్లి జైరెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా శ్రీమద్భగవద్గీత బుకులను దేవాలయంలో గ్రామస్తులకు పంపిణి చేశారు.అలాగే నవయుగ యూత్ సభ్యుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో యువకులు,భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్లూర్,యూసుఫ్‌నగర్ గ్రామాలల్లో గ్రామ సభలు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మంలడలంలోని కల్లూర్,యూసుఫ్‌నగర్ గ్రామాలల్లో జిపిడిపి గ్రామ సభలు నిర్వహించారు.ఈ మేరకు కేంద్ర పభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంజయ్య,తుకారాం గౌడ్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎస్ఐకి సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి.వెంకటేశ్వర్లును శుక్రవారం వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏరెడ్డి ప్రవీణ్, దారం బాల్ రెడ్డి, సంకోజి హరీష్ ఉన్నారు.

## భారత్ జోడో న్యాయయాత్రపై దాడి సరికాదు



కోరుట్ల, ప్రభాతవార్త

భారత్ జోడో న్యాయయాత్రలో రాహుల్‌గాంధీ బస్సుపై అస్సోంలో దాడి చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీనాయకులు అన్నారు. పీసీసీ పిలుపు మేరకు, జువ్వాడి నరిసింగరావు ఆదేశానుసారం పట్టణంలోని శాంతియుతంగా కొవ్వొత్తులతో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసి గుండాలను, అస్సాం నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ బస్సుపై దాడి ప్రజాస్వాయ్యంపై దాడిగా కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు నయీం, వెంకటేష్‌గౌడ్, సత్యనారాయణ, మధు, రిజ్వాన్, నర్సయ్యా, నజ్జు, సత్యనారాయణ, శంకర్, రహీం, తిరుపతి, బారీ, రియాజ్, లక్ష్మీనారాయణ, గంగాధర్, కిషన్, రాజం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం



కోరుట్ల, ప్రభాతవార్త

అయోధ్య శ్రీరామమందిరం ఆలయం శ్రీబాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా పట్టణంలోని గాంధీరోడ్‌లో శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను స్థానిక శ్రీవేంకటేశ్వరాలయం నుండి గాంధీరోడ్, కార్గిల్ చౌరస్తా వరకు ఊరేగించారు. ఈ కళ్యాణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కృఫకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది నరిసింహాచారి, భానుమూర్తిలతో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.




## శ్రీమహదేవస్వామి ఆలయ స్వాగతతోరణం ప్రారంభం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీమహదేవస్వామి ఆలయ స్వాగత తోరణాన్ని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం స్థానిక గడిబురుజు వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం వద్ద అర్చకులచే ప్రత్యేక పూజలు జరిపించి తోరణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాటం పద్మ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, ఆలయ కమిటీ సభ్యులు గెల్లె గంగాధర్, నరేందర్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం




కథలాపూర్, ప్రభాతవార్త

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను భగ్నం చేయడానికి యాత్రపై బీజేపీ గుండాలు చేసిన దాడిని ఖండిస్తున్నామని కాంగ్రెస్ జిల్లా నాయకులు చెదలు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఇలాంటి పోకిరి చేష్టలు చేయడం సరికాదని, అధికారంలో ఉన్నారు కదాయని దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మరోమారు దాడికి దిగితే కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలకు గుణపాఠం చెబుతారన్నారు.

## శ్రీ విజ్ఞాన్‌లో జై శ్రీరాం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :

మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామంలో గల శ్రీవిజ్ఞాన్ స్కూల్ నందు విద్యార్థులు సోమవారం అయోధ్యలో చారిత్రాత్మకమైన రోజు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్టలో భాగంగా ప్రత్యేకంగా జై శ్రీరాం ఆకారంలో విద్యార్థులు ఏర్పాడ్డారు. విద్యార్థులు జై శ్రీరాం ఆకారంలో కూర్చుని భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామంలో ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, గ్రామ పంచాయతీ సిబ్బందిని , డా.జగన్ మోహన్‌రావును సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.అంతకుముందు గ్రామంలో అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇందరిమ్మ కాలం నుండి కూడా నిరుపేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, గృహలక్ష్మి పథకంలో భాగంగా గత తెలంగాణ ప్రభుత్వం మంజూరుచేసిన ప్రొసిడింగ్స్ ద్వారా ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారికి మొదట ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజల పక్షాన ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరుతున్న అని అన్నారు.కులవృత్తులకు, కుల సంఘాల అభివృద్ధికి గత ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు.జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి అభినందనీయమన్నారు.గత ప్రభుత్వంలో కెసిఆర్ గ్రామ సర్పంచుల భాధ్యతలు పెంచి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని నేడు తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.చెరువులను పురద్దరించిన ఘనత, ఉచిత చేపపిల్లల పంపిణీ ఘనత కెసిఆర్‌దే అన్నారు.ప్రతి గ్రామానికి నేడు ఒక కార్యదర్శి నియామకం.ఈ కార్యక్రమంలో ఎంపిపి ములాసపు లక్ష్మి, జెడ్పిటిసి మహేష్, సర్పంచ్ స్వప్న రాజేశ్వరరెడ్డి, ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్, డా.జగన్‌మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు సురేంధర్‌రావు, డిఆర్‌డివో నరేష్, డిఈ మిలింద్, ఎంపిడివో, శైలజ రాణి, వార్డు సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు.



# ఉద్యమకారుడి సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ

## ఫిబ్రవరీ 11న తిరుపతిలో అవార్డు ప్రధానం

## ఎంపిక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ



**బుగ్గారం,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు,సీనియర్ జర్నలిస్టు,హక్కుల సాధన పోరాట యోధుడు,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి సేవారత్న నేషనల్ అవార్డు 2024కు ఎంపికయ్యారు.ఈ ఉద్యమకారుడి సేవలను,ఉద్యమాలను వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా గుర్తించి,ఎంపిక పత్రాన్ని జారీ చేసింది.ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సేవారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన పత్రాన్ని చుక్క గంగారెడ్డికి అందజేసి,అభినందించారు.ఫిబ్రవరీ 11న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న నేషనల్ అవార్డును చుక్క గంగారెడ్డికి అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాల్లపల్లి సురేంధర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనలతో చుక్క గంగారెడ్డి ఉద్యమసేవలను,వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,కేరళ,కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరు అవుతారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యంయం గౌతమ్,రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా రాములోరి పండుగ

**వెల్గటూర్, ప్రభాతవార్త :**

అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి మండలం అన్ని గ్రామాలతో పాటుసోమవారం మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులందరూ బైక్‌లతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పెద్ది సురేష్‌శ్రీలతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్, సర్పంచ్ మెరుగు మురళి, ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, గంధ్ర వసంతరావు, ఆలయ పూజారి వకుళాంభరణం, నరసింహస్వామి, వకులాంభరణం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు సంగటి శ్రీనివాస్, గుమ్మల వెంకటేష్, వార్డు సభ్యులు గుమ్మల మల్లేష్, కొండ లక్ష్మినారాయణ, గట్ల రాజేంధర్, గుంత సంతోష్, వనపర్తి గిరిధర్, రాయిళ్ల రాజు, సిరిపురం తిరుపతి, పెద్ది శ్రీనివాస్, జైశెట్టి రాజు, బండారి నరేష్, వేముల పరమేష్, పాదం సతీష్, గట్ల వంశీకృష్ణ, పెద్దూరి సంతోష్, దేవిరెడ్డి ప్రసాద్, వెలగందుల సంతోష్, లకుమల్ల సాయి, పంబాల సతీష్, మోరుగు సంజయ్, పందిరి వెంకటేష్, పరంకుశం సాయి, రంగు మణిదీప్, కొప్పుల ప్రవీణ్, రంగు మహేష్, రంగు హరీష్, మూగల శేఖర్, ఎర్రోళ్ల అంబరీష్, గుమ్మల సౌమిత్, అక్షయ్, గ్రామంలోని యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ నామంతో మారుమోగిన దేవాలయాలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని దేవాలయంలో ఉదయం నుండి, భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. దేవాలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో జరిగే ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఎల్ఈడి టివి ద్వారా ప్రసారాన్ని వీక్షించారు. తనంతరం అన్నదానం నిర్వహించి, గ్రామాల్లో సాయంకాలం దీపాలు వెలిగించి శ్రీరాముని ఊరేగింపు జరగడం చెప్యాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో కాషాయపు తోరణాలతో పాటు ఇంటింటికి శ్రీరాముని జెండాలు ఇవ్వడం జరిగింది. శ్రీరాముని జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీలో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ యూత్ సభ్యులు యువకులు పెద్దఎత్తున గ్రామంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. శ్రీరాములపల్లి గ్రామంలో అయోధ్య కరసేవక్ కార్యక్రమంలో పాల్గొన్న చల్ల అశోక్‌రెడ్డి, ఈ సందర్భంగా గ్రామస్తులు సన్మానం చేశారు. పలు దేవాలయాల్లో మహిళలు భక్తులు చిన్నారులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.






# రామనామ స్మరణంతో మారుమోగిన ధర్మపురి క్షేత్రం

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**ధర్మపురి,ప్రభాతవార్త :**

అయోధ్య రామాలయంలో సోమవారం చేపట్టిన విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ధర్మపురి క్షేత్రం రామనామ స్మరణంతో మారుమోగింది. ధర్మపురిలోని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా పార్టీలకతీతంగా వందలాదిమంది బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఇట్టి ర్యాలీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యక్రమం గురించి ప్రసంగించారు.అలాగే స్థానికంగా పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులుచే రాముడికి సంబంధించి భక్తి పాటలు పాడించారు.సాయంత్రం వేళలో పాఠశాలల విద్యార్థులు రామాయణంలోని రామలక్ష్మణులతో పాటు ఇతర పాత్రలకు సంబంధించి వేషధారణలతో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో టివీల ద్వారా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించారు.

# రెండువేల మంది భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ



**ధర్మపురి,ప్రభాతవార్త :**

అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ధర్మపురి క్షేత్రంలో దమ్ మారో దమ్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.స్థానిక నంది విగ్రహం వద్ద పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా స్థానిక భక్తులతో పాటు క్షేత్రానికి వచ్చే భక్తులకు సుమారు 2 వేల మందికి పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేయడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

# వెనుగుమట్లలో శ్రీరామ్ సేవా ఆధ్వర్యంలో అన్న సమర్పణ

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

అయోధ్యలో భవ్య రామమందిరంలో బాల రాముడికి ప్రాణ ప్రతిష్ట శుభ సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో శ్రీరామ్‌సేవా ఆధ్వర్యంలో అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమర్పణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ సంతోషంగా పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

## కాకతీయ విద్యార్థుల సీతారామ లక్ష్మణ వేషధారణ, ర్యాలీ




కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
కరీంనగర్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు సీతారామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణలతో వచ్చి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ర్యాలీగా జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమమును పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, శ్రీ సీతారామ లక్ష్మణుల చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సోమవారం అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు గల విశిష్టతను, గత 500 సంవత్సరాల నుండి మనం ఈ అయోధ్య రామ మందిరం గురించి ఏ విధంగా పోరాడుతూ సాధించామో వివరించారు. అదేవిధంగా బృందం కూడా ఈ రామ మందిర విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ వేషాలతో ర్యాలీగా వచ్చిన మా చిన్నారులను చూసిన స్థానికులు పూలవర్షంతో స్వాగతించి స్థానిక కట్టరాంపూర్‌లోని అభయాంజనేయ స్వామి గుడిలోకి తీసుకెళ్లి పురోహితుల ఆశీర్వచనం ఇప్పించడం చాలా ఆనందంగా ఉందని కరస్పాండెంట్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దశరథం, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న శాతవాహన విద్యార్థులు



కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
శాతవాహన విశ్వవిద్యాలయంలోని ప్రాంగణ కళాశాలైన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌కు చెందిన విద్యార్థులు రాయకంటి వంశీ ఎంకాం ద్వితీయ సంవత్సరం, మంథని సుష్మ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాలకు చెందిన పి.సంధ్యారాణి ఎంఏ తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థిని కేంద్ర ప్రభుత్వ యువజన కార్యకలాపాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంఎల్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో దేశంలోని 12 రాష్ట్రాల నుండి వివిధ యూనివర్సిటీలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రదర్శించి ప్రతిభ కనబరిచారు. ఈ శిక్షణ శిబిరం ముగింపుకొని వచ్చిన విద్యార్థులను శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సంకశాల మల్లేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కంచ తిరుపతి, డి.విజయ్ ప్రకాష్, అధ్యాపకులు అభినందించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో వీ.హెచ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని సోమవారం మాజీ పీసీసీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు దర్శిం చుకున్నారు. ఈయ నకు దేవస్థానం అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగ తం పలికి అంతరా లయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం పజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. వీ.హెచ్.రావు వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, దొడ్డిపట్ల సత్యలింగం, తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, ఎం.డి.జిందా తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కరసేవకులకు ఘనసన్మానం



కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
500 సంవత్సరాల భారతీయుల కలకు సోమవారం కార్యరూపం దాల్చి, అయోధ్యలో శ్రీరాముని దివ్య ఆలయం ప్రారంభం అయిన శుభ సందర్భంగా కరసేవలో పాల్గొన్న కరీంనగర్ కర సేవకులకు రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి కర సేవకులు శ్రీ బొమ్మకంటి కిషన్, గుజ్జ శ్రీనివాస్, సాయిని మల్లేశం, కోమల ఆంజనేయులు, సూర్య భానులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. సనాతన ధర్మం, ఉన్నత విలువలకు ప్రతిరూపం అయిన శ్రీరాముని దివ్య మందిరం నేడు అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ జరగడం ఎంతో సంతోషంగా ఉందని, రాముని ఆదర్శవంతమైన జీవన విధానం, అన్నదమ్ముల అనుబంధం, విలువలు అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో రామ రాజ్య స్థాపన జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే రెనే హాస్పిటల్ సర్వమత సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కరసేవకులు వారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బంగారి రజని ప్రియదర్శిని, ప్రజ్ఞా భారతి నాయకులు సీపీ నిరంజనా చారి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు కోమల్ల రాజేందర్ రెడ్డి, జగదీష్, ఇనుగుర్తి రమేష్, మధుసూదన్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, జనరల్ మేనేజర్ లయన్ అరవింద్ రావు, శాతావాహన లయన్స్ క్లబ్ సెక్రెటరీ మహేందర్, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామ నామ స్మరణతో మార్మోగిన అచీవర్స్ పాఠశాల



కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో అయోధ్య బాల రాముని ప్రతిష్ఠ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు జై శ్రీరామ్ ఆకృతిలో కూర్చొని తమ యొక్క భక్తిని చాటారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతికక కార్యక్రమాలలో విద్యార్థులు రామనామ స్మరణ, సంకీర్తనలు, రాముని జీవిత చరిత్ర సంబంధించిన లఘు నాటికలు ఎంతో ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా విద్యార్థులు అయోధ్య బాల రామ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం వీక్షించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాముని జీవితం మానవునికి దిక్సూచి అని కొనియాడారు. మానవ జీవితం రామునితో ముడిపడి ఉందని, ఈ విధంగా మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం, జనవరి 22 – ప్రభాతవార్త:
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. సీఎం నిర్వహిస్తున్న ప్రజావాణికి మన జిల్లా నుంచి 144 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. దరఖాస్తు దారులకు నోటీసు జారీ చేయాలని అన్నారు. ఆ నోటీసులో ఏడు రోజుల్లోగా జారీ చేసిన నోటీసు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు సూధన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.



## గులాబీ పార్టీకి రాం రాం

### - హస్తం గూటికి చేరిక

### - మంత్రి తుమ్మల సమక్షంలో స్వాగతం

రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 22:
రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబి పార్టీకి రాం రాం పలికారు. సోమవారం భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారందరినీ స్వాగతించి మెడలో కాంగ్రెస్ కండువాలు వేసి హస్తం గూటికి చేర్చుకున్నారు. మంచుకొండ సర్పంచ్ వాంకుడోతు విజయ దీపక్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వివరాలను మంత్రికి జాబితా అందచేసిన అనంతరం సానుకూలతను వ్యక్తం చేసి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త, పాత తారతమ్య భేదం లేకుండా నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని వారికి ఎల్లవేళలా నియోజకవర్గ శాసనసభ్యుడిగా మంత్రిగా అండగా వుంటానని భరోసా కల్పించారు. పార్టీలో చేరినవారిలో భూమా నరేష్, నునావత్ సురేష్, దొడ్డ ఉప్పి, భూక్యా శంకర్, ధరావతు శివ, భూక్యా వెంకటేష్, లింగాల నాగరాజు, దంతాల సాయిబాబా, అల్లిక శ్రీకాంత్, బాదావతు లింగ్య, భూక్యా నాగ, భూక్యా ఉప్పి, భూక్యా లక్ష్మ, వాంకుడోతు సుక్యా, భూక్యా వినోద్, బాణోత్ అల్లు, జాటోతు భద్రం, బాణోతు రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ నాయకులు మందడపు భాస్కర్‌రావు, మలీదు జగన్, అరివికట్ల ప్రేమ్‌కుమార్, దొంతిబోయిన సత్యనారాయణ, గుత్తా వెంకటేశ్వర్‌రావు, భూక్యా భద్రునాయక్, దోమకంటి నాగేశ్వరరావు, అర్వపల్లి వీరయ్య, దారావతు కోటేశ్వరరావు, వంగర వినయ్, అర్వపల్లి శ్రీను, తేజావత్ బాసు, భూక్యా గణేష్, భూక్యా చంద్రం పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హోమం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి రోడ్ నెం. 9లో గల దేవాలయ ఆవరణలో శ్రీసీతారామ లక్ష్మణ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు మధుసూదన్ శర్మ, గిరి ప్రసాద్ శర్మలు ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రతిష్ఠ కార్యక్రమాలను వీక్షించారు. భారీ సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు, రకరకాల ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. కోలాటాలు ప్రత్యేకంగా నిలిచాయి.

రాజన్న సిరిసిల్ల వార్త



## రామభక్తిని చాటుకున్న కళాకారుడు హరిప్రసాద్..



అద్భుతంగా నేసిన బంగారు చీర

మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి
హరిప్రసాద్ దంపతులకు ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, జనవరి 22, ప్రభాతవార్త : రామాయణంలోని వివిధ ఘట్టాలను పొందుపరుస్తూ బంగారు చీరను అద్భుగంగా నేసి ఆ సీతమ్మ తల్లికి కానుకగా ఇస్తూ కళాకారుడు హరిప్రసాద్ ంా వ ు బ. ్ క ి ్త ని చాటుకున్నాడని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కళా ఆద్వర్యంలో శ్రీ అయోధ్య రామ మందిరంలో శ్రీ దశరథ రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ దంపతులను పాలక వర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న రోజు ఎన్నో దశాబ్దాల స్వప్నం రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో సిరిసిల్లకు చెందిన వెల్ది హరిప్రసాద్ ఆ సీతమ్మ తల్లి కోసం కళాత్మకంగా బంగారు చీరను నేసి కానుకగా ఇవ్వడం గర్వ కారణమన్నారు. గతంలో హరిప్రసాద్ జీ20 సదస్సు లోగో, అగ్గిపెట్టెలో, సూదిలో ఇమిడే చీరలను, ప్రముఖుల ముఖ చిత్రాలతో కలిగిన వస్త్రాలను తయారు చేశారని కొనియాడారు. హరిప్రసాద్ దంపతులకు నూతన వస్త్రాలను అందించి 11 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారున్ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకుడు

సిరిసిల్ల బ్యూరో, జనవరి 22, ప్రభాతవార్త : అయోధ్య రామునికి బంగారు పట్టు చీరను నేసిన కళాకారున్ని బిఆర్ఎస్ నాయకుడు ఘనంగా సన్మానించాడు. సోమవారం సిరిసిల్ల పట్టణంలో చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ దంపతులను బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్ ఘనంగా సన్మానించారు. హరిప్రసాద్ తన అద్భుత కళా నైపుణ్యంతో శ్రీ రామునికి బంగారు పట్టు చీరను నేసి అందజేయడం సిరిసిల్లకే గర్వకారణమని రామ్మోహన్ అన్నారు. ఇప్పటికే జీ20 లోగో, అగ్గిపెట్టెలో ఇమిడే చీర, సూదిలో ఇమిడే చీరతోపాటు ప్రముఖుల ముఖ చిత్రాలతో వస్త్రాలను కళాత్మకంగా తీర్చిదిద్దాడని కొనియాడారు. అయోధ్యలో శ్రీ రాముని పాదాల చెంతను బంగారు చీరను అందించడం పట్ల వెల్ది హరిప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాధు



చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోజున చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కేశవపట్నం 24/7 న్యూస్ అనే వాట్సప్ గ్రూప్‌లో పాకాల విజయేందర్‌రెడ్డి, ఫేస్‌బుక్‌లో మావురపు అశోక్ అనే వ్యక్తులు మంత్రి పొన్నంపై అసభ్య పదజాలంతో అనుచిత పోస్టులు పెట్టారని, మంత్రి వ్యక్తిగత పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా అసభ్య పోస్టులు పెట్టడం వారి దిగజారుడు తనానికి నిదర్శణమని అన్నారు. సదరు వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ కోరారు. ప్రజారంజక పాలనతో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి కొందరు దుర్మార్గులు ఓర్వలేకపోతున్నారని, పిచ్చిరాతలు, వెర్రి కూతలు కూస్తున్నారని అన్నారు. ఫిర్యాధు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి ప్రవీన్‌కుమార్, పూదరి వేణు, ఎనగందుల లక్ష్మన్, గట్టు ప్రశాంత్, పోటు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## సిరిసిల్లలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన ర్యాలీ



సిరిసిల్ల బ్యూరో, జనవరి 22, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై దాడిని నిరసిస్తూ సిరిసిల్లలో ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆద్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో బిజెపి గుండాలు అస్సాంలోని సోనిత్ పూర్‌లో దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, వైద్య శివప్రసాద్, గడ్డం నర్సయ్య, సూర దేవరాజు, ఆకునూరి బాలరాజు, సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో హనుమాన్ ఆయలంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది



రుద్రంగి ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ ఆయలంలో సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ట నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. రాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో హనుమాన్ ఆయలంలో భజన కీర్తనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నాదనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులు తర్రె మనోహర్, మంచె రాజేశం, గంగమల్లనయ్య, వెంకటష్, అభిలాష్, యాదయ్య, గంగాధర్, మహేష్, లచ్చిరెడ్డి, నర్సింగ్, మనోజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో శ్రీరాముని శోభయాత్ర



ఎండపల్లి, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామ జయరామ జయజయరామ ఈ తారక మాత్రమే ప్రస్తుతం వాడవాడలా మారుమవుతుంది. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడు. 500 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ కలగంటున్నా అయోధ్య రామ జన్మభూమిలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని శ్రీరాముని శోభాయాత్రలో మహిళలు ఆలయ పూజారి రామాలయం అధ్యక్షులు న్యాతరి మల్లేశం, గ్రామసర్పంచ్ కొమ్ము రాంబాబు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో దుకాణాల షెట్టర్ల ధ్వంసం



సిరిసిల్ల టౌన్, జనవరి 22, ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే దుకాణాల సముదాయంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో షెట్టర్లు ధ్వంసం అయ్యాయని కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ ఎల్లె లక్ష్మీనారాయణ ఆరోపించారు. సోమవారం ధ్వంసం అయిన షెట్టర్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుకాణాలలో బ్లీచింగ్ పౌడర్ నిలువ ఉంచడంతో వర్షంతో తడిచి చెడిపోయాయని తెలిపారు. షెట్టర్లు తుప్పుపట్టి పూర్తిగా ధ్వంసం అయినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మున్సిపాలిటీలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిపై విచారణ జరిపిస్తామని లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దుబాల వెంకటేశం, నాయకులు స్వర్గం రాజు, వెల్ది రమేష్, అడ్డగట్ల శంకర్, బీపేట కుమార్, మార్గం లక్ష్మన్, అల్లె బాలరాజు, ఆడెపు రాజులున్నారు.

## విశాఖ చారిటబుల్ ట్రస్ట్ సేవలు విస్తృత పరచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో గతంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారని, వాటిని మరింత విస్తృతం చేయాలని పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి పలువురు విజ్ఞప్తి చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా చెన్నూరులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండి సతీష్ ఆధ్వర్యంలో వివేక్‌ను కలిసి రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఉండే ప్రాంతాల్లో బోర్‌వేల్స్‌తో ప్రజల దాహార్తిని తీర్చాలని ఒక వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంకె రామ్మూర్తి, కాసిపాక రాజేష్, ఎం.రాజేందర్, ఉమేష్‌లు పాల్గొన్నారు.



# అయోధ్యలో.. ఘనంగా బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట





మొదటి పేజి తురువాయి..

ఈ కార్యక్రమానికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన సతీమణి శాలినిరెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ గందె రాధికశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వైభోగాన్ని నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అనేక గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవంతో పాటు అయోద్యలో శ్రీరాముని విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని పెద్ద పెద్ద ఎల్ఈడిల ద్వారా భక్తులు వీక్షించారు. ఈ సందర్బంగా వేద పండితులు శ్రీరాముని కళ్యాణ అట్టహాసాన్ని పూర్తి చేసి, ఆనాడు రాముని పరిపాలన దక్షత.. ఆయన గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు మానవాళికి మార్గదర్శకుడని ఆయన అన్నారు. రామాయణం ద్వారా ప్రజలకు ఎన్నో హితబోధనలు చేసారని, సమాజంలో మనిషి నడవడిక ఎలా ఉండాలో.. రామాయణ ప్రారాయాణం చేస్తే తెలుస్తుందన్నారు. శ్రీరామచంద్రుని కృపాకటప్షాలతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని రాములోరిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే కౌశిక్ తెలిపారు. అనంతరం ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు రాములోరి కళ్యాణ అక్షితలను భక్తులకు అందజేసారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, హుజురాబాద్ ఎమ్మార్వో విజయ్‌కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నేతలు రాములోరి కళ్యాణానికి హజరైయ్యారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలోని మండప హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ రాముల వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కౌన్సెలర్ బింగి మహేష్, వంగల దివ్య శ్రీనివాస్, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, కొత్త అనిల్, తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, ఎర్ర శ్రీనివాస్, పాత సత్యలక్ష్మి, సిరిగిరి శ్రీకాంత్ తదితరులున్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి

- కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటి ఉత్తమ పలితాలు రాబట్టాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 22, ప్రభాతవార్త:** సాంకేతికతను అందిపుచ్చుకుని డిజిటల్ తరగతుల సహాయంతో విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, వెంకంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇంటరాక్టివ్ ప్లాట్ పానల్స్ (ఐఎఫ్‌పి) సహాయంతో డిజిటల్ రూపంలో ఉపాధ్యాయులు తరగతులను బోదిస్తున్న విదానాన్ని, కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమ అమలు తీరును ఆయన పరిశీలించారు. సిలబస్ ఎంత వరకు పూర్తయింది...డిజిటల్ రూపంలో తరగతుల బోధన ఎలా ఉంది...? కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమంలో బాగంగా కంప్యూటర్ విద్య నేర్పిస్తున్నారా..? అనే వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బోర్డుల సహాయంతో తరగతులు బోదించే తీరు కంటే ఇంటరాక్టివ్ ప్లాట్ పానల్స్ సహాయంతో డిజిటల్ రూపంలో తరగతుల బోదన సులభంగా ఉంటుందని విద్యార్థులకు త్వరగా తరగతులను అర్థం చేసుకునే వీలు కలుగుతుందని అభ్యసన సామర్థ్యాలు మెరుగవుతాయని కలెక్టర్ తెలిపారు. పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులు సద్వినియోగం చేసుకోవాలని పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటేలా ఉత్తమ పలితాలు సాదించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అకాంక్షించారు. కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం కంప్యూటర్ తరగతులు నిర్వహించాలన్నారు. తమ పరిధిలో ఉన్న వనరులను వినియోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకం పెంచేలా విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి రమేష్ కుమార్, కో ఆర్డినేటర్ శైలజ తదితరులున్నారు.







## 108, 102 అంబులెన్స్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జీ లక్ష్మణ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** 108, 102 అంబులెన్స్ వాహనాలను హన్మకొండ జిల్లా ఇంచార్జీ లక్ష్మణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. కమలాపూర్ మండల కేంద్రంలోని హస్పటల్ ప్రాంగణంలో ఉన్నటువంటి 108, 102 అంబులెన్స్‌లను జిల్లా ఇంచార్జీ లక్ష్మణ్ తనిఖీ చేస్తూ అంబులెన్స్‌లో ఉన్నటువంటి మానిటర్, ఏఈడి సక్షన్ ఆపరేటర్, బిపి ఆపరేటర్, గ్లూకో మీటర్ వంటి పరికరాల పనితీరును పరిశీలించారు. ఇంజక్షన్లు, మందుల యొక్క ఎక్స్పైరీ డేట్ లను పరిశీలించారు. అన్ని రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి చేశారు. సిబ్బంది ఎల్లప్పుడూ విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శ్రీనివాస్, పైలట్ కేదారి, 102 కెప్టెన్ తిరుపతి కి తగు విధంగా సూచించారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక హోమాలు, దీపారాధనలు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం అయోధ్యలో నిర్మించిన రామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంతో పాటు పోత్కపల్లి, గుంపుల అదే విధంగా వివిధ గ్రామాలలోని దేవాలయాల్లో ప్రత్యేక హోమాలు, భజనలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సతి సమేతంగా 50 జంటలు ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల ప్రధాన రహదారుల వెంట శ్రీరామున్ని భక్తులు ఊరేగింపు అలాగే శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో 1001 దీపాలను వెలిగించారు. శ్రీరామ నామంతో ఆలయాల్లో మారుమోగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... అయోధ్య రామాలయంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అశేష జన వాహిని మధ్య జరుపుకోవడం అదే విధంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక హోమాలు, భజనలు నిర్వహించడం శ్రీరాముడు అంటే అందరి వాడని, ప్రతి ఇంటికి ఇదొక పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నదని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓసిపి 5, జిడికె 2ఎ గనిని సందర్శించిన డైరెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5, జిడికె 2ఎ గనిని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జిడికె ఓసిపి 5 ప్రాజెక్టుకు సంబంధించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్‌లను పరిశీలించి, గ్యాలరీలలో పని స్థలాలలో జరుగుతున్న పనులను పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవానాకు సంబంధించి వివరాలను జిఎంను అడిగి తెలుసుకున్నారు. జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్ గని క్వారీలోకి వెళ్లి కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. తదనంతరం కోల్ డంపింగ్ యార్డ్ వద్ద కోల్‌ను పరిశీలించారు. కోల్ రవాణా త్వరితగతిన అయ్యేలా చూడాలని సూచించారు. పని ప్రదేశాలలో తప్పనిసరిగా రక్షనతో విధులు నిర్వహించాలని, ఎప్పటికప్పుడు దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చేయాలని సూచించారు. అనంతరం జిడికె 2ఎ గనిలోకి వెళ్లి గనిలో చేపట్టిన రక్షణ చర్యలను పరిశీలించారు. గనిలో తప్పనిసరిగా రక్షణతో విధులటు నిర్వహించాలని సూచించారు. ఆర్జీ 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్‌వి.రావు, కాలరీ మెనేజర్ అనిల్ గబాలే, సర్వే అధికారి అశోక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఇతర అధికారులున్నారు.



# కరీంనగర్ నగరంలో పర్యటించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల

- పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే, మేయర్
- రేకుర్తి కంకాలమ్మ కేతేశ్వర ఆలయంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
- సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని, జాతరకు చేయబోయే ఏర్పాట్ల పరిశీలన
- టవర్ సర్కిల్‌లో వాల్మీకి మహర్షి ఆలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం నగరంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. 18, 19 డివిజన్ పరిధిలో గల శ్రీ కంకాలమ్మ కేతేశ్వర ఆలయాన్ని నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేదర సంఘం ఆధ్వర్యంలో కంకాలమ్మ కేతేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో నూతన కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం రేకుర్తి గుట్ట సమీపంలో గల సమ్మక్క సారలమ్మ వనదేవతలను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఫిబ్రవరి మాసంలో జరిగే వనదేవతల జాతరకు నగరపాలక సంస్థ ద్వారా చేయబోయే ఏర్పాట్లను మేయర్‌ను అడిగి తెలుసుకుని, ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో నగరపాలక సంస్థ ద్వారా కోటి రూపాయల నిధులతో చేసిన పలు ఏర్పాట్లను పరిశీలించి, వచ్చే వనదేవతల జాతరకు నగరపాలక సంస్థ ద్వారా కోటి రూపాయలతో చేసే ఏర్పాట్లపై చర్చించి, ప్రజలకు జరిగే ఏర్పట్లలో లోటుపాట్లు, ఇబ్బందులు జరుగకుండా చర్యలు తీస్కోవాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరంగా చేయాల్సిన పలు ఏర్పాట్లపై కలెక్టర్ త్వరగా చర్యలు చేపట్టి, ఏర్పాట్లు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం రేకుర్తిలోని అమృతేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. మరో వైపు నగరంలోని టవర్ సర్కిల్ సమీపంలో వాల్మీకి మహర్షి దేవాలయాన్ని ప్రారంభించి, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గొప్ప వనదేవతల జాతర సమ్మక్క సారలమ్మ జాతర అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేకుర్తిలో అత్యంత వైభవంగా వనదేవతల జాతర సాగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు సమ్మక్క సారలమ్మ జాతరకు నగరపాలక సంస్థ నుండి రూ.కోటి నిధులు కేటాయించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ, సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే సమ్మక్క గద్దెల చుట్టు సీసీ రోడ్లు వేసి, రేలింగ్ ఏర్పాటు చేసి, గుట్టకు మెట్ల నిర్మాణం చేయడం, స్నానాలకు గదులు ఏర్పాటు చేయడం, కేనాల్‌ను శుద్ధి చేయడం లాంటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మళ్లీ వచ్చే ఫిబ్రవరి మాసంలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనుంది కాబట్టి మళ్లీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ ద్వారా జాతర ఏర్పాట్లకు మరో రూ.కోటి నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే వనదేవతల జాతరకు మున్సిపల్ పాలకవర్గం పక్షాన సుమారు రూ.కోటి నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు రెండు, మూడు రోజుల్లో జాతర ఏర్పాట్ల పనులు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈసారి కూడా 5 లక్షలకుపైగా భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం గానీ పోలీస్ యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా జాతరకు జిల్లా యంత్రాంగం నుండి చేయాల్సిన ఏర్పాట్లను ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. జాతర 5 రోజుల ముందు నుండే కెనాల్ నుండి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి దానిపై ఎలాంటి యాక్షన్ ప్లాన్ లేదని, త్వరగా ఆక్షన్ ప్లాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం కూడా చర్యలు తీస్కోవాలని అన్నారు. నగరపాలక సంస్థ ద్వారా చేయాల్సిన ఏర్పాట్లను చేసినప్పటికీ జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ పక్షాన చేయాల్సిన చర్యలు త్వరగా ప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల రోజులు మాత్రమే జాతరకు సమయం ఉంది కాబట్టి వెంటనే జాతరకు ఆక్షన్ ప్లాన్ తయారు చేసి ఏర్పాట్ల చర్యలు ప్రారంభం చేయాలని కోరారు. నగరపాలక సంస్థ ద్వారా జాతర సందర్భంగా నగరపాలక సంస్థ నుండి పారిశుద్ధ్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణ, ఏదుల్ల రాజశేఖర్, వంగల శ్రీదేవి పవన్, పిట్టల వినోద్, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, ప్రభాతవార్త:** సమాజ మణిహారమైన ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలు సమాజ మణిహారమేనని, వారి బంగారు భవితకు పునాది వేసి స్వేచ్ఛాయుత వాతావరణం, పోషకాహారం అందించాలన్నారు. ఆడపిల్లలు వారి హక్కులను స్వేచ్ఛాయుతంగా వాడుకునే స్వతంత్ర్యాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం బేటి బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ బాలిక దినోత్సవ సంతకాల సేకరణ బ్యానర్‌లపై సంతకాలను చేసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీఓలు మహేశ్వర్, రాజు, డీఆర్డీఓ శ్రీలత, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరాముడు ప్రపంచ మానవాళికే ఆదర్శనీయుడు

- పొల్సాని సుగుణాకర్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్‌లోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల ప్రసన్నాంజనేయ దేవస్థానం ఆవరణలో పెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌పై అట్టి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడమైంది బీజేపీ సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు ఎల్ఈడీ స్క్రీన్‌పై భక్తి భావనతో వీక్షించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ శ్రీరాముడు హిందువులకు మాత్రమే ఆదర్శనీయుడు కాదని, ప్రపంచ మానవాళికే ఆదర్శనీయుడు అని కొనియాడారు. పితృవాక్య పాలన, ప్రజా సంక్షేమ పాలన, ఆదర్శమైన జీవన విధానం, ఒకే మాట ఒకే బాణం లాంటి అనేక ప్రత్యేకతలు శ్రీరాముని సొంతమని కొనియాడారు. అలాంటి శ్రీ రాముడు పుట్టిన స్థలంలో భవ్య రామమందిరం నిర్మాణం సమస్త మానవాళికి ప్రేరణదాయకం అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం వందలాది భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మురళీధర్ ఆచార్యులు, కన్నబోయిన ఓదెలు, గంప జగన్, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, కామారపు నరహరి, మొలుగురి కిషోర్, కూరగాయాల తిరుపతి, మిర్యాల్కర్ ఆనంద్, నడిగోట్టు కుమార్, నగునూరి లక్ష్మణ్, బాసం కుమార్, వందలాది భక్తులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో ఘనంగా అయోధ్య రామునికి స్వాగతం



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోలని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీరామ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు శ్రీరామునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీరాముడు ధర్మానికి మార్గదర్శకుడని, ధర్మ రక్షణకై పాటుపడిన గొప్ప దేవుడని అన్నారు. రామ నామాన్ని జపించిన వారు పాపవిముక్తులవుతారని, కష్టాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండటమే కాకుండా సోదరుల పట్ల సోదర భావాన్ని, పిల్లల పట్ల అమితమైన ప్రేమను కలిగి ఉండాలని సూచించారు. రాముడు సకల గుణాలు కలిగినవాడని, అందరి వ్యక్తుల్లో ప్రథమ స్థానంలో ఉంటాడని అందుకే అతడిని పురుషోత్తముడిగా కొలుస్తారని చెప్పారు. సోమవారం రాముని జన్మస్థలమైన అయోధ్యలో చాలా దేదీప్యమానంగా ఆలయ పరిసరాలతో పాటు నగరంతయూ విద్యుత్ కాంతులతో అలకరించి ఘనంగా స్వాగతించడం జరిగిందని చెప్పారు. ఎన్నో సంవత్సరాల తర్వాత సుమారు 90 సంవత్సరాల తరువాత భవ్యమైన రామ మందిరాన్ని నిర్మించుకోగలిగామని తెలుపుతూ, అయోధ్య రానున్న రోజుల్లో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారడమే కాకుండా ప్రజల్లో ప్రేమ ఆప్యాత పట్ల అవగాహన పెంపొందించడం పట్ల చాలా కీలకంగా ఉంటారని చెప్పారు. ఇక నుండి రాముని జన్మ స్థలంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను అధిక సంఖ్యలో నిర్వహించడం జరుగుతుందని, రామాయణాన్ని సమగ్రంగా పఠించడం ఉంటుందని చెప్పారు. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీరామునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రామ నామాన్ని విద్యార్థుల చేత జపింపచేశారు. ప్రాంగణం మొత్తం రామ మయంతో శోభిల్లింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో అయోధ్య రామమందిర విశిష్ట వేడుకలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** 500 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి స్వస్తి చెబుతూ సోమవారం అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట కాబడుతున్న శుభతరుణాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వేడుకను నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణమంతా రామతత్వాన్ని బోధించేలా అలంకరించారు. కార్యక్రమంలో రాముని గుణగణాల గురించి రాముని గొప్పదనం గూర్చి పాఠశాలల చైర్మెన్ రమణరావు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుల రామమందిర విశిష్టత గూర్చి చక్కగా వివరించారు. ఉపన్యాసాలతో కూడిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. రాముని నుంచి మనం ఎన్నో నేర్చుకోవాలని, ఇన్ని సంవత్సరాల తరువాత రామమందిరాన్ని నిర్మించుకోవడం మన అదృష్టమని అన్నారు. రాముని పరిపాలన దక్షత, ధర్మం మనదేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలిపాయని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతా అయోధ్యమయం.. అందరినోట శ్రీరామనామ స్మరణే..

## పూలవనాలుగా మారిన పల్లెల్లోని రామమందిరాలు.. టీవిలకే అతుక్కుపోయిన భక్తజనం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
అయోద్య నగరంలో 500ఏళ్ల నాటి కల సోమవారం సాకారం కావడంతో.. యావత్తు ప్రపంచంతో పాటు కరీంనగర్ జిల్లా పరిధిలో శ్రీరాముని భక్తులు రామనామ స్మరణతో.. దేవాలయాలలో ఇళ్లలోని పూజమందిరాలలో టీవిల ముందు అతుక్కుపోయారు. ఎక్కడ చూసిన అంతా అయోద్యమయం.. అందరినోట శ్రీరామనామస్మరణే.. పల్లెల్లో ఎక్కడ చూసిన ఆంజనేయస్వామి ఆలయాలు, సీతరామ చంద్రస్వామి ఆలయాలు పూలవనాలుగా మారిపోయాయి. ఆలయాలను సర్వంగా సుందరంగా సప్తవర్ణాల పుష్పాలతో.. శోభాయామానంగా తీర్చిదిద్దారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు ఆలయాలను దర్శించుకుని, సీతరామచంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. కరీంనగర్ జిల్లాకే తలమానికంగా నిలిచిన ఏకైక అతిపెద్ద రామలయం, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయం, కమలాపూర్‌లోని సీతరామచంద్రస్వామి ఆలయంలో, జమ్మికుంట, హుజురాబాద్, వావిలాలలో ఉన్న సీతరామచంద్రస్వామి ఆలయాలకు భక్తులు పొటెత్తారు. వీణవంక మండల కేంద్రంలో రాములోరి శోభాయాత్రలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఎక్కడ చూసిన పండుగ వాతవరణం కొట్టచ్చినట్లుగా కనిపించింది. రాములోరి ఆలయాలలో మహాఅన్నదాన కార్యక్రమాలు, పులిహోర ప్రసాదాలు భక్తులకు విరివిరిగా పంపిణీ చేసారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో పెద్ద పెద్ద ఎల్ఈడి టీవి స్క్రీన్‌లను ఏర్పాటు చేసి, ఆయోద్యలో జరుగుతున్న రామ్‌లలా విగ్రహాప్రతిష్ట కార్యక్రమాలను గంటల తరబడి టీవిలకే అతుక్కుపోయి భక్తులు వీక్షించారు. అనేక గ్రామాలలో శ్రీ బాలరామ విగ్రహ్ ప్రతిష్ట సందర్బంగా శ్రీరామ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.



ఇల్లందకుంట రాములోరి ఆలయంలో శేషం రామచార్యులు, శేషం వంశీధరచార్యులు, ఉదయమర్రి కృష్ణామూర్తి శర్మ, డింగరి హరికృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడ చూసిన రామనామస్మరణతో పల్లెలు, పట్టణాలు మారిమ్రోగిపోయాయి.





# అంగరంగ వైభవంగా శ్రీరాముని వేడుకలు..

## ఆకట్టుకున్న ఉత్తరాది రాష్ట్రాల వలస కార్మికుల కలశ యాత్ర

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండల కేంద్రంలో ఆయోధ్య రామ మందిర తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాముని శోభా యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలోని పనుగట్ల నుండి శ్రీరాముని శోభాయాత్ర బయలుదేరి బస్టాండ్ మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నుండి అంబేద్కర్ నగర్, జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల నుండి స్థానిక రామాలయం వరకు శ్రీ రాముని శోభా యాత్ర భక్తుల కోలాటాల తో యువకుల డాన్స్‌లతో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది. శ్రీరామ నామస్మరణం మారుమ్రోగింది. మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో మంగళహారతులతో స్వాగతిస్తూ శ్రీరామున్ని దర్శించుకున్నారు. అదే విధంగా కమలాపూర్ మండల కేంద్రానికి ఉత్తరాది రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వలస కార్మిక మహిళలు కలషలతో ప్రత్యేక అలంకరణలతో నెత్తిన పెట్టుకుని శోభయాత్రను సబ్ స్టేషన్ బిసి కాలనీ నుండి బస్టాండ్ మీదుగా రామాలయం వరకు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కమలాపూర్ మండలంలోని మద్యం షాపులు, మాంసాహార షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు.



# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జెండాల పంపిణీ..

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై హనుమంతుని జెండాలు ఉండాలనే ఉద్దేశ్యంతో స్థానిక శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పురోహితులు రతన్ శర్మ ఆధ్వర్యంలో జెండాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవస్థానంలో పలు కాలనీలలో హనుమాన్ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ అయోధ్యలో జరుగుతున్న శ్రీ రాములోరి ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై హనుమాన్ జెండా ఎగురవేయాలనే ఉద్దేశ్యంతో పట్టణంలోని పలు కాలనీలలో హనుమాన్ జెండాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ, సెక్రటరీ యాంసాని భాగ్యలక్ష్మి, మాడిశెట్టి రేవతి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వీణవంకలోని మెయిన్ రోడ్డు పనులు పూర్తిచేయాలి.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త: సమ్మక్క - సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో వీణవంక మండల కేంద్రంలోని నాలుగు వరుసల రోడ్డును నిర్మాణ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ముందు రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్డు పనులను కాంట్రాక్టర్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎవ్వరు అధైర్య పడవద్దని, తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఒక్కొక్కటిగా అన్ని పనులు నేరవేరుస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే వీణవంక రోడ్డును మొదట పూర్తి చేస్తానని, ఇప్పటికే అధికారులతో పాటు ఎస్ఆర్ఎస్‌పి అధికారులతో మాట్లాడనని వెంటనే రోడ్డు పూర్తి చేస్తానని అన్నారు. సమ్మక్క జాతర కు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, ఎంపిడివో శ్రీనివాస్, ఎస్ఐ బి. వంశీకృష్ణ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ..



**కమలాపూర్, ప్రభాత వార్త:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీంపల్లిలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12వ తేదిలలో ఖమ్మంలో జరుగు ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత ప్రధాన అంశంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవాజీ పద్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల రఘుపతి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్, మునిగ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిశాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో శ్రీరామ శోభయాత్ర..



**వీణవంక, ప్రభాత వార్త:**
అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని సోమవారం వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో, మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ప్రతి గ్రామంలో ఇంటి ముందు ఐదు జ్యోతులను వెలిగించారు. అనంతరం నిర్వహించిన శ్రీరాముని శోభ యాత్రలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్, ఉప సర్పంచ్ భానుచందర్ లతో పాటు పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగరావుతో పాటు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌ని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడిపికొండ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఐపిఎస్ పాఠశాలలో రామనామ దృశ్యం ఆవిష్కృతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



అయోధ్య రామ మందిరం సోమవారం రోజున ప్రారంభోత్సవ నేపథ్యంలో ఐపిఎస్ పాఠశాలలో చిన్నారుల వేషాధారణ, విద్యార్థులచే రామనామం ఆవిష్కరించారు. సోమవారం ఐపిఎస్ పాఠశాలలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. విద్యార్థులు తమ భక్తి భావాన్ని ఆవిష్కరించుటం అభినందనీయమని ఐపిఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ అన్నారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛత్రపతి విగ్రహం ఏర్పాటుకు వినతి పత్రం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మున్సిపల్ పరిధిలోని పూసల రోడ్డు ఆటో స్టాండ్ శివాజీ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డులోని డివైడర్‌లో హిందూ టైగర్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కోసం స్థలం కొరకు అనుమతి కోరుతూ మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్‌కు ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన, బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఛత్రపతి శివాజీ చౌరస్తా పూసల రోడ్డు ఆటో స్టాండ్ వద్ద శివాజీ జయంతి వేడుకలు, హిందూ పండుగలను పట్టణ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, పూసల రోడ్డును శివాజీ చౌరస్తాగా నామకరణం చేశామన్నారు. ఇంతకు ముందు విషయాన్ని అనేక సార్లు మున్సిపల్ అధికారులకు తెలిపామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## రామ భక్తులకు పులిహోర స్వీట్లు పంపిణీ



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

అయోధ్య రామ మందిరం బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వైశ్య సంఘం నాయకులు అల్లంకి శ్రీనివాస్, పల్లా వాసు ఆధ్వర్యంలో శ్రీరాముని చిత్ర పటానికి అర్చకులచే పూజలు నిర్వహించి, భక్తులకు పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీ రామ మందిరం బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్తర కార్యక్రమం అని, ఎన్నో ఏళ్ల కళ నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి భాస్కర్, పల్లా కిషన్, జూలూరి అశోక్, పల్లా అపర్ణ సురేష్, సిరిపురం రమేష్, అల్లంకి కరుణాకర్, తుమ్మ రాజ్‌కుమార్, ఐల సాంబమూర్తి తదితరులున్నారు.

## దుర్గామాత టెంపులో ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అయోధ్యలో బాల శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జిడికె ఓసిపి 5 వర్క్‌షాప్‌లో గల దుర్గామాత టెంపులో ఎఐటియుసి ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఎం.మహేష్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్లు మహేష్, రాజేశ్వరావు, సురేందర్ రెడ్డి, ఎఐటియుసి నాయకులు బోగ సతీష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎడవెల్లి రాజిరెడ్డి, పర్శ రాములు, పాపన్న, ఎస్అండ్‌పిసి వెంకట స్వామి, బిఎంఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, వెంకటేష్, హెచ్ఎంఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ పూజల్లో పాల్గొన్నారు.



## అయోధ్యకు మద్ధతుగా శ్రీరామ కల్యాణం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఎనిమిదో కాలనీ హనుమాన్ ఆలయంలో సోమవారం ఘనంగా శ్రీ సీతారామ చంద్ర కల్యాణ మహోత్సవం జరిగింది. అయోధ్యలో బాల రాముడి అభిజిత్ లగ్నంలో ప్రాణ ప్రతిష్ట జరిగిన విషయం విధితమే. హనుమాన్ దేవాలయంలో అంగరంగ వైభవంగా అర్చకులు సుమంత్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం జరిగింది. జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అనే భక్తుల నినాదాలతో దేవాలయం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో దేవనపల్లి చక్రపాణి, దేవనపల్లి సురేందర్, భాస్కర్ రెడ్డి, శివ, మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## గుండె సంబంధించిన వ్యాధుల నిర్ధారణ శిబిరం ప్రారంభం



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ వారు జిడికె 11వ గనిలో ఉద్యోగులకు గుండె సంబంధించిన వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ముఖ్య అతిథిగా సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, గని ఏజంట్ చిలుక శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వారం రోజుల పాటు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గని వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరం వద్ద బిపి, మధుమెహం, ఈసిజి, ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించి, వైద్యులు, ఉద్యోగులకు ఆరోగ్యంగా జీవించడానికి ఆహారపు అలవాట్లు, తగినంత నిద్ర, యోగ, వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి ఉద్యోగి ఈ వైద్య నిర్ధారణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.సుమన్, డాక్టర్ ప్రణవ్, ఇన్‌ఛార్జి మెనేజర్ బి.మల్లేశం, సీనియర్ పివో జి.రవీందర్, ఫిట్ సెక్రటరీ ఎం.సంపత్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, టెక్నిషియన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

ముత్తారం, ప్రభాతవార్త.

అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో గల దేవాలయాలు శ్రీరామ నామ స్మరణతో మారుమోగాయి. మండల కేంద్రంలోని హనుమన్ ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. లక్కారంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేపట్టారు. హెడ్ కానిస్టేబుల్‌సురేందర్ క్వింటాల్ బియ్యం అన్నదానం కోసం అందజేశారు. సీతంపేట గ్రామంలోని హనుమాన్ దేవాయలంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తుల సహకారంతో అన్నదానం చేశారు. గ్రామాల్లో అయోధ్య నుంచి తీసుకు వచ్చిన అక్షింతలను చల్లుకొని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, లక్కారం సర్పంచ్ లలిత, మాజ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, మాజీ సర్పంచ్ గంగుల రాజలింగం, లింగం రామయ్య, గంగుల కుమార్, లింగం పెద్ద మల్లయ్య, చంద్రయ్య, గంగుల రాజయ్య, నూనెటి మధూకర్, రాపల్లి మల్లేష్, లక్కేపురం నరేష్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## కర సేవకులకు ఘన సన్మానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

అయోధ్య రామాలయ సాధన కోసం నిర్వహించిన ఉద్యమాలలో పాల్గొన్న స్వయం సేవకులకు ఘన సన్మానం చేశారు. విహెచ్‌పి ఆధ్వర్యంలో రామాలయ సాధనకు కర సేవ ఉద్యమంలో పాల్గొన్న కర సేవకుడు యాదగిరి సత్తయ్యను విహెచ్‌పి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ 500 సంవత్సరాల పవిత్ర రామాలయ ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రామ మందిర నిర్మాణ ఉద్యమాలలో పాల్గొన్నందుకు గర్విస్తున్నానని అన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం



గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పాగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆర్జీ 1 ఏరియాకు మొదటి సారి వచ్చిన సందర్భంగా ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. సింగరేణిలోనే కీలకమైన డైరెక్టర్ ఆపరేషన్స్‌తోపాటు డైరెక్టర్ పాగా కూడా పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మి నారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శోభయాత్ర

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శోభయాత్ర సోమవారం నిర్వహించారు. గ్రామాలలో రామాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధి వీధిన శోభయాత్రను భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ నినాదాలతో ఘనంగా చేపట్టారు. ముస్తాబాద్ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేలాది మంది హిందూ బంధువులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించేందుకు భారీ తెరను ఏర్పాటు చేశారు. అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు గావిచారు. నిత్య పూజలు, భజనలు, శ్రీరామ కీర్తనల ఆలాపనలతో దేవస్థానం మొత్తం పండగ వాతావరణం నెలకొంది. నిన్నటి నుంచే ఆలయ ప్రాంగణమంతా పరిశుభ్రం గావించి, ముగ్గులు, రంగవల్లులు తీర్చిదిద్దారు. అయోధ్య అక్షంతలను ప్రతి హిందూ కుటుంబానికి అందజేసి, రామ సేవ భక్తులను అభినందించారు. భక్తులకు అనంతరం పూజారులు ఆశీర్వాం అందించారు. అయోధ్యలో వైభవంగా బాల రాముడి తొలి దైవ దర్శనం చూసి పులకించి పోయిన భక్తులు అనంతరం అయోధ్య అక్షంతలను తలపై వేసుకున్నారు. రామ నామ కీర్తనలతో డిజె చప్పుళ్లలతో వాడ వాడకు ఊరు ఊరు ఎక్కడ చూసిన జైశ్రీరామ్, జైజై శ్రీరామ్ నినాదించారు. మహిళలు మంగళ హారుతలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని పలు గ్రామాలలో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ మేరకు రుక్మాపూర్ గ్రామంలో ఎన్‌హెచ్ఐఎం 20 లక్షల నిధులతో పల్లె దావాఖనను ప్రారంభించిన అనంతరం సాంబయ్యపల్లి గ్రామంలో ఎమ్‌జిఎన్ఆర్‌జిఎస్ నిధులు 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. మంగళపల్లి గ్రామంలోఅంబేద్కర్ సంఘ భవనంను, గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. 25 లక్షల నిధులతో గ్రామ పంచాయితీ భవనం 9.20 లక్షల నిధులతో అంబేద్కర్ సంఘ భవనాన్ని నిర్మించగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తారని ఆ దిశగానే ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు చిలుక లింగయ్య, డా. కొత్తపల్లి రామకృష్ణ, వెల్మ నాగిరెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, కుకట్ల తిరుపతి, వెల్మ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్‌లు పెద్దెల్లి సురేష్, కాల్వ రమ్యశ్రీ అనిల్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మాజీ సర్పంచ్ క్యర సురేందర్, నాయకులు మణిశంకర్ రెడ్డి, నిజానపురం చందు,మోహన్,మునిగాల సుధాకర్ గౌడ్, వెల్మ తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, ఎవన్ రెడ్డి ఎముండ్ల శ్రీనివాస్, శంకర్, మావురం రాములు, సంబోజి సునీల్, శ్రీను, ఒరుగుల రమేష్, మచ్చ రమేష్, కేతిరెడ్డి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి యువ సేవాదళ్ కు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సేవలను అందించేందుకు పలువురు పురుష యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి తెలిపారు. ఈ మేరకు పలువురు సోమవారం సేవా చేసేందుకు దరఖాస్తులు చేసుకోగా వాటిని స్వీకరించి మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో దైవ చింతన సత్ప్రవర్తన కలిగి సేవాభావం ఉన్న యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈనెల 31లోగా దరఖాస్తులను ఫారంతో పాటు ఆదార్‌కార్డు, ఫోటో జతపర్చి ఆలయంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848765282 నెంబరును సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిచెలిమి చంద్రయ్య, మెర్గు వినిల్, భీమనాథుని సిద్దార్థ, అఖిల్, వినిల్, సింగిరెడ్డి శ్రీచరణ్, పాల్గొన్నారు.



## భగవతిలో రామ్ లల్లా ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు



కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:
భగవతి పాఠశాలలో అయోధ్యా రాం లల్లా ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని సీతారామ, లక్ష్మణ సమేత మూర్తుల ముందు దీప ప్రజ్వలన, పుష్పాలంకరణతో పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి భక్తి ప్రపత్తులలో ప్రారంభించగా జై శ్రీరామ్ అంటూ రామ నామ స్మరణతో విద్యార్థులు తమ భక్తిని ఎంతో ఘనంగా చాటుకున్నారు. అనంతరం విద్యార్థులు రామ సంబంధిత నృత్య గానాలతో ఆహూతులను తరింపచేయగా, ఉపాధ్యాయులు రామ గానాలాపనతో అంతా రామమయం గావించారు. కోట్లాది మంది కోరికలు ఫలించి అయోధ్య బాల రాముడి యొక్క ప్రాణప్రతిష్ఠ గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా ఘనంగా వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాల నిరీక్షణ ఫలితమే నేటి బాల రాముడి ప్రాణప్రతిష్ఠ శుభ ఘడియలని తెలియజేశారు. రాముడు అందరికి ఆదర్శనీయమని, మర్యాదా పురుషోత్తముడని, రామాయణం ఒక మహాకావ్యం అని, అన్ని మతాలకతీతంగా నేటీ ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని తెలియజేశారు. అనంతరం జై శ్రీరామ్ అంటూ విద్యార్థులంతా సందేశాన్ని అందించారు.

## పలు ఆలయాల్లో విప్ పూజలు



పెగడపల్లి - ప్రభాతవార్త :
అయోధ్యలో శ్రీరామ బాల విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా కీచులాటపల్లి, మ్యాకవెంకయ్యపల్లి హనుమాన్ ఆలయాల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీచులాటపల్లి గ్రామంలో సీనీయర్ నాయకులు లింగంపెల్లి మహేష్ ఇంట్లో జరిగిన పట్నాలకు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఎంపిటీసీ సభ్యులు కొత్తపెల్లి రవీందర్, నాయకులు ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, మధుసూధన్ రెడ్డి, లింగంపెల్లి నరేందర్, దీకొండ అజేయ్‌కుమార్, ఐరుగురాళ్ల దుర్గయ్య, రంగు మహేందర్, శేఖర్, ఎర్ర అంజయ్య, లక్ష్మణ్, మంద శ్రీనివాస్, కుంచె రాజేందర్, నిచిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పర్ణశాలలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
అయోధ్యలోని శ్రీరా మలల్లా ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్ణశాల శ్రీసీతా రామచం ద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారికి సహస్ర నామార్చన, రామ రక్షణ స్తోత్రం, విష్ణు సహస్ర నామార్చన పారాయణ, విశేష ప్రసాద నివేదన, భక్తులకు వితరణ, సాయంకాలం దేవాలయం చుట్టూ దీపారాధన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

**-దుమ్ముగూడెం ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో**

అయోధ్యలోని బలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఆత్మారాముడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోర్సా అశోక్, పలువురు ట్రస్ట్ బోర్డు మెంబర్‌లు, భక్తులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ప్రాణప్రతిష్ఠ తిలికించడానికి ఎల్ఇడి ఏర్పాటు



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలికిచండానికి ఆలయంలో ఎల్ఇడి స్క్రీన్‌ను ఆలయ ట్రస్టు ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రాణ ప్రతిష్ఠ విజయ సంకల్ప కార్యక్రమం చెపట్టిన సాయి మహిళా సేవా సమితి బృందం జనవరి 2 నుండి ఈనెల 22 వరకు ప్రతిరోజు ఇంట్లో హనుమాన్ చాలిసా శ్రీరామ నమజపాన్ని చెపట్టారు. ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా చొప్పదండికి చెందిన అనుమండ్ల అరుణ శ్రీనివాస్ దంపతులు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రాణ ప్రతిష్ఠను తిలికించగా విశ్వహిందూ పరిషత్ వారు తమ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు దండె జమున, చేపూరి హేమ, ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగయ్య, దూస రాము, కటుకం మల్లికార్జున్, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, పిట్టల లచ్చయ్య, దూస లక్ష్మినర్సయ్య, బ్రహ్మణపల్లి నాగరాజు, దూస రమేష్, అనుమండ్ల శ్రీనివాస్, చిలుకమారి లక్ష్మీరాజం, చేపూరి సత్యనారాయణ గౌడ్, విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, గుర్రం చంద్రారెడ్డి, సాయి మహిళా సేవా సమితి సభ్యులు దండె లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, వెంగల భారతి, దూస శారద, దూస అరుణ, కొంజర్ల లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనికి



చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా రిజిష్టర్‌లను పరిశీలించారు. నిలువలను పరిశీలించారు. నాసిరకం మందులను అమ్మితే కఠిన చర్యలుంటాయని అన్నారు.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

ఎండపల్లి, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుడిసెలపేట గ్రామంలో తేది 23. 01. 2024 రోజున ఉదయం 9. 00 గంటల నుండి లయన్స్ ఐ హాస్పిటల్ రేకుర్తి బృందంచే ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించబడును. కంటి చూపులో లోపాలు ఉన్న వారిని డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతె బిందు ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్నవో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించగలము. పేషెంట్ వెంట ఉన్న ఒకరికి పేషెంట్‌తో సహా భోజన వసతి మరుసటి రోజు ఉచిత రవాణా సౌకర్యంతో ఇంటికి చేర్చగలము. ఇట్టి సదా అవకాశాన్ని వెల్గటూర్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోగలరని విజ్ఞప్తి. ఆపరేషన్ చేయించుకునేవారు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తీసుకొని రాగలరు. స్థలం రైతువేదిక గొడిసెలపేట. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం తిరుపతి, కార్యవర్గం సభ్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును.

## దళిత, గిరిజన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**– డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించిన టిఎస్ఎస్‌డబ్ల్యూజెఎ నాయకులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కను తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం విజయమై హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొ నియోజక వర్గంలో సుమారు 30 నుంచి 50 వరకు వివిధ పత్రికలు, టివి ఛానల్, మీడియా సంస్థలలో దళిత, గిరిజన జర్నలిస్టులు పని చేస్తున్నామని, వారంతా చాలీచాలని జీత భత్యాలతో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నామని, జర్నలిస్టులలో కూడా దళిత, గిరిజన జర్నలిస్టులు కూడా చాలా కీలకమని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. దళిత, గిరిజన జర్నలిస్టులందరికీ సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఒక ఎకరం స్థలం కేటాయించాలని, అదేవిధంగా భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, తమ కోసం ఎస్సీ,



ఎస్టీ జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, అదేవిధంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి రాజ్, కార్యవర్గ సభ్యులు గైని భూమేష్, శేఖర్, లక్ష్మణ్, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**జోగాపూర్‌లో విషాదం**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గసికంటి అజయ్ (22) అనే యువకుడు ఆదివారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అజయ్‌కి గ్రామంలో ఉపాధి లేకపోవడంతో గల్ఫ్ దేశం వెళ్లేందుకు ప్రయత్ని చంగా, చేతిలో డబ్బులు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టంకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కగాను ఒక్క కొడుకు ఆత్మహత్యకు పాల్పడటంతో తల్లిదండ్రులు గసికంటి రమేష్ లక్ష్మిల రోధనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్ తదితరులు పరామర్శించారు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ కొవ్వుత్తుల ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త.

ఎఐసిసి అగ్రనేత, కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్యా స్పందన చూసి ఓర్వలేక బిజెపి గుండాలు అస్సాంలోని సోనిత్ పూర్ జిల్లాలో దడికి పాల్పడ్డాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కాంగ్రెస్ పార్టీ పక్షాన బ్రిడ్జీ మహాంకాళి చౌరస్తా నుంచి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు, గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలని, ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎవరూ వ్యవహరించిన రాబోయే ఎంపీ ఎలక్షన్లలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనికరపు



రాకేష్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, నాగుల రాము గౌడ్, పులి రాంబాబు గౌడ్, అక్కనపల్లి నరేష్, ముంజ ఉమేందర్, కోయినేని శ్రీనివాస్, దాడి మల్లేశం, పీర్ మహమ్మద్, నేరెళ్ల శ్రీధర్, వలి, రజాక్, అరుణ్ తేజ చారి, మస్తాన్, నాగుల మహేష్, ప్రకాష్, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరలించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## చందుర్తి మండలంలో గ్రామ గ్రామాన పూజలు, అన్నదానాలు

చందుర్తి, ప్రభాతవార్త.

అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, భజన, కీర్తనలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే చందుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు.



మిగతా గ్రామాల్లో కూడా ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. రామ జన్మ భూమి అయోధ్యలో ఆ యుగ పురుషుని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని దేశమంతటా పండుగల జరుపుకోవడం సంతోషకరమని భక్తులు అన్నారు. ఆ బాల రాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతో షాలతో ఉండాలని ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**– ప్రతిమ ఫౌండేషన్ అధినేత వికాస్ రావు**


చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో జరిగిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులు పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి కిష్టంపేట, ద్వితీయ బహుమతి మల్యాలకు మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని అన్నారు. యువత సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని అన్నారు. గ్రామంలో ఆంజనేయ స్వామికి వికాస రావు దీప దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమలాకర్ రావు, నాయకులు ఆది రవి, రాకేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ప్రారంభాన్ని చూసేందుకు ఎల్ఈడిల ఏర్పాటు

వేములవాడ, ప్రభాతవార్త.



అయోధ్యలో రామ మందిర ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు వేములవాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎల్ఈడి స్క్రీన్‌లను బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఏర్పాటు చేయించారు. ఆలయం మెట్లపైన కూర్చొని ఆయన రామాలయ ప్రారంభ కార్యక్రమాన్ని భక్తులు, పట్టణ ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు కార్యక్రమం చూడ్డానికి ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేసిన బిజెపి నాయకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం డైరీని, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యసాయాధికారి ఆదిరెడ్డి, రా ష్ట్ర సహ అధ్యక్షుడు జె.కాంతారావు, జిల్లా అధ్యక్షుడు కె.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డి.నాగార్జున, కోశాధికారి ఎం.ఉమాపతి, ఎం.శ్రీనాథ్, ఎడిఎ పెద్దపల్లి, వ్యవసాయాధికారులు ప్రమోద్, మోహన్, రాంబాబు, అలివేణి, ప్రత్యూష, అనిత, శ్రీకాంత్, డేవిడ్ రాజు తదితరులున్నారు.



## 29న ఖాళీ ఉన్న పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** మంథని, సుల్తానాబాద్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 4 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఈ నెల 29న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రమాకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వైద్యులు జనవరి 29న జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికేట్‌తో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9492457809 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ రామ నామస్మరణతో మారుమ్రోగిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం శ్రీ రామ నామ స్మరణతో మారుమోగింది. గోదావరిఖని కోదండ రామాలయం ఆవరణలో శ్రీ రామ నామ జపంతో పండగ వాతావరణం కనిపించింది. వేలాది మంది శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ 1000 సార్లు స్మరిస్తూ రాశారు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ రోజున ప్రపంచ వ్యాప్త హిందువుల స్వాభిమానాన్ని నిలబెట్టిన ఆలయ నిర్మాణాన్ని జరపడం జరిగిందని, అయోధ్య రామ జన్మ భూమి కోసం మూడు లక్షల మంది ప్రాణాలర్పించి సాధించడం జరిగిందని, ఎంతో మంది త్యాగాల ఫలితం హిందూ సమాజ స్వాభిమానాన్ని నిలిపిన క్షేత్రం అయోధ్య రామ జన్మ భూమి ఉద్యమంలో అమరులైన కార్యకర్తలందరికీ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నివాళి ఘటిస్తుందని ప్రతినిధులు తెలిపారు. అలాగే రామ జన్మ భూమి ప్రాణ ప్రతిష్ఠ అక్షంతల కార్యక్రమం దేశ వ్యాప్తంగా శ్రీరామ తీర్థ క్షేత్ర విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశంలోని ప్రతి గ్రామానికి చేరవేసే విధంగా మారుమూల ప్రాంతాలకి సైతం కార్యకర్తలు చేరుకొని శ్రీరాముని అక్షింతలు ఆశీర్వాద రూపంలో ప్రతి ఇంటికి చేరుకోవాలని యోచన చేసి ప్రతి ఇంటిని శ్రీరాముడు స్పర్శించడం జరిగిందని, ఇది కార్యకర్తల గొప్ప తనం, ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యకర్తలందరికీ శ్రీరాముని ఆశీస్సులుండాలని విశ్వహిందూ పరిషత్ కోరుతూ రానున్న రోజుల్లో హిందూ సమాజ సంఘటన హిందూ స్వాభిమానాన్ని నెలకొల్పే అన్ని కాశీ, మథుర లాంటి ఆలయాలను, మందిరాలను క్షేత్రాలను కాపాడుకుంటామని సమాజంలో హిందూ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకట రావు, జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, నగర అధ్యక్షులు తానాజీ జాదవ్, నగర కార్యదర్శి మేడగోని రవీందర్, అడిగొప్పుల రాజు, ముష్కె సంపత్ యాదవ్, నేరేడుకొమ్మ వెంకటస్వామి, ఆలయ ఈవో శంకరయ్య, ప్రధాన అర్చకులు మధుసూదన చార్యులు, రావుల శ్రీనివాస్, గోటికార్ లింగన్న, శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, జలంధర్, శివ, అనిరుద్, బండ సమ్మన్న, అరవింద్, దిగంబర్, అజయ్, తిరుమల, మమత, సంధ్య, రచన, లక్ష్మి, కొండపర్తి లింగన్న తదితరులున్నారు.

# రామాలయాల్లో ప్రత్యేక పూజలు

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:



అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిర పునఃప్రారంభం బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలోని రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో రామాలయంలో పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయం వద్ద గ్రామంలో భక్తులకు,ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వగ్గు రఘు, వైస్ చైర్మన్ వగ్గు రాజు, లింగాల శివాలయం కమిటీ అధ్యక్షులు దాచేపల్లి సుధాకర్,సర్పంచ్ మామిడి వెంకన్న, సభ్యులు వగ్గు వీరయ్య, చినపంగి నాగరాజు, వగ్గు ఎల్లయ్య, వగ్గు రమేష్, చినపంగి ఉపేందర్, వగ్గు అజయ్, వగ్గు శోభన్,తదితరులు పాల్గొన్నారు.

# జిడికె 2ఎ గనిలో ప్రమాదం

## - మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిలో సోమవారం ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మైనింగ్ సర్దార్ మండల సమ్మిరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. టబ్బులు హరియా అయ్యి మైనింగ్ సర్దార్ మండల సమ్మి రెడ్డి తీవ్ర గాయాల పాలయ్యాడు. టబ్బుల లింక్ తెగిపోయి కిందకి జారి మైనింగ్ సర్దార్‌ను ఢీకొట్టాయి. దీంతో సమ్మిరెడ్డి కాళ్లు, చేతులకు గాయాలు కావడమే కాకుండా, తలకు కూడా దెబ్బ తగిలింది. అయితే తోటి కార్మికులు గనిపైకి గాయపడ్డ సమ్మిరెడ్డి తీసుకు రాగా, అక్కడి నుంచి గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాద విషయం తెలిసిన వెంటనే నాయకులు అక్కడికి చేరుకొని వైద్యాధికారులతో మాట్లాడారు. కాగా సమ్మిరెడ్డికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రికి సమ్మిరెడ్డి తరలించారు. ఈ సంఘటనపై గుర్తింపు సంఘం ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషయ్య స్పందించారు. రక్షణ పర్యవేక్షణలో యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ యాజమాన్యంకు కార్మికుల రక్షణపై లేదని విమర్శించారు. 2ఎ గనిలో జరిగిన ప్రమాదానికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర కన్వీనర్ మాదాసి రామ్మూర్తి, కో కన్వీనర్ నాగెల్లి సాంబయ్యలు స్పందిస్తూ సింగరేణి బొగ్గు గనులలో జరిగే ప్రమాదాలకు అధికారుల అత్యుత్సాహమే కారణమని అన్నారు. జిడికె 2ఎ గనిలో మైనింగ్ సర్దార్ ప్రమాదానికి గురి కావడం యాజమాన్యం రక్షణ చర్యలను ఉల్లంఘించడమేనని ఆరోపించారు. గని ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని, భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బిజెపి మత రాజకీయాలను తిప్పి కొట్టండి

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:



బిజెపి మత రాజకీయాలను తిప్పి కొట్టి భారత లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని భక్తాళపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం మండల శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశాన్ని మత ప్రాతిపదికన బిజెపి ప్రభుత్వం చీల్చే ప్రయత్నం చేయడం బాధాకరం అన్నారు. రామమందిరం ప్రారంభాన్ని స్వయానా దేశ ప్రధానిక నరేంద్రమోడి చేతులమీదుగా ప్రారంభం చేయడం దేశ లౌకిక ప్రజాస్వామ్య విలువలను మంటగలపడమే తప్ప మరోటి కాదన్నారు. మోడీ మత రాజకాయాలను రానున్న కాలంలో ప్రజావాదులు ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గోపాల్ దాస్ ,శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెమ్మాది వీరయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మాది అడివయ్య,ఇరుగు రమేష్, సైదులు, కిరణ్, రామకృష్ణ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# నవ్వి పోవుదురు గాక...రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంబాలు

**ఆర్ అండ్‌బీ, విద్యుత్ శాఖలు పట్టించుకోవాలంటున్న గ్రామస్థులు**

**శరవేగంగా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు, నాణ్యత నిబంధనలేవి**

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఎన్నో ఏండ్ల చిరకాల కోరికైన చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి నుండి గాగిరెడ్డిపల్లి, సుందరగిరి వరకు 15 కోట్ల రూపాయల వ్యయంతో, ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపూర్ మీదుగా హుస్నాబాద్ వరకు 24 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అయితే నవాబుపేట కొండాపూర్ గ్రామాల మధ్య రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించకుండా, కనీసం పక్కకు జరపకుండా అలానే ఉంచి రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండటం చూసి జనాలు నవ్వుకుంటున్నారు. నాణ్యతతో శాశ్వత కాలంగా ఉండాల్సిన రోడ్డు నిర్మాణ పనులను నిర్లక్ష్యంగా చేసుకుంటూ వెళ్తున్నా పట్టించుకునే వారు, తనిఖీలు చేయాల్సిన వారు లేకపోవడం బాధాకరం. కొండాపూర్, నవాబుపేట గ్రామాల ప్రజాప్రతినిధులు వెంటనే రోడ్డుకు మధ్యలో అడ్డుగా వస్తున్న విద్యుత్ స్థంబాలను తొలగించి రోడ్డు విస్తరణ పనులు కొనసాగించే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని ఇరు



గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఆర్ అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారులు చొరవ తీసుకొని విస్తరణ పనులకు అడ్డుగా వస్తున్న సమస్యలను పరిష్కరించాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు. ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో థార్ రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన ఎన్నో ఇబ్బందులు, ప్రమాదాలు, రవాణా స్థంబించిన పరిస్థితుల నుండి ఉపశమనం కలుగుతుందని ఎదిరి చూస్తున్న ప్రజలు నాణ్యతతో కూడిన రోడ్డు విస్తరణ పనులు జరగాలని కోరుకుంటున్నారు.

# రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**ఆలయంలో అభిషేకం-భక్తుల భజనలు**

**అలరించిన విద్యార్థుల సంస్కృతిక నృత్యాలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకుని రామనామ స్మరణతో గంభీరావుపేట మండలంలోని పలు ఆలయాలు సోమవారం మార్మోగాయి. మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళలు రంగు రంగుల ముగ్గులు వేశారు. ఆలయంలో మహిళలు పారాయణం, పెద్ద ఎత్తున భక్తులు భజనలు, రామనామ కీర్తనలు ఆలపించారు. ప్రతిష్టా మహోత్సవం పురస్కరించుకుని స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు పలువురిని అలరించాయి. ఊరు ఊరు కదలి ఆలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇకపోతే మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆయా గ్రామాలలోని భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివెళ్లి భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. ప్రతీ ఇంటి ముంగిట్లో ముగ్గులు వేసి, సాయంత్రం ఇండ్లలో నెయ్యితో కూడిన ఐదు దీపాలను వెలగించారు. అనంతరం టపాసులు పేల్చారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరువైన త్రాగునీరు

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం వస్తున్న రోగులకు త్రాగడానికి మంచినీరు కరువయ్యాయి. ప్రతి రోజు వైద్య పరీక్షల నిమిత్తం మండలంలోని వివిద గ్రామా నుండి రోజుకు 60నుండి 70మంది అవుట్ పేషంట్లు వస్తుండగా, డాక్టర్లు , సిబ్బంది వైద్య సేలు అందిస్తున్నప్పటికీ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో స్థానిక అధికారులు,వైద్య సిబ్బంది విఫలం అయ్యారు.ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలకు విచ్చేసే ఉన్నతాధికారులు కూడా గమనించకపోవడం గమనార్హం.గత కొన్ని నెలల క్రితం వాటర్ ఫిల్టర్ మరమ్మత్తులకు గురికావడంతో దాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.దీంతో త్రాగడానికి మంచినీరు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆసుపత్రికి విచ్చేస్తున్న రోగులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా మంథనిలో శ్రీరామ భక్తుల శోభయాత్ర

## - పాల్గొన్న వందలాది మంది మహిళలు
## ఆకట్టుకున్న కోలాటాలు నృత్యాలు

మంథని - ప్రభాతవార్త

అయోధ్యలో బాలరాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరిగిన పవిత్ర రోజును పురస్కరించుకుని సోమవారం మంథనిలో శ్రీరాముని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో శ్రీరాముని శోభయాత్రలో పాల్గొని రాముని కృపకు పాత్రులైనారు. స్థానిక శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ శోభయాత్ర పట్టణంలోని ఎరుకలగూడెం, బస్టాండ్ ఏరియా, అంబేద్కర్ చౌరస్తా, శ్రీపాదచౌక్, గాంధీచౌక్, లక్ష్మీనారాయణస్వామి దేవాలయం, రావులచెరువుకట్ట, మందాట, తమ్మిచెరువుకట్ట మీదుగా తిరిగి అయ్యప్పస్వామి దేవాలయానికి చేరుకుంది.



ఈ శోభయాత్రలో వందలాది మంది మహిళలు సాంప్రదాయ చీరల్లో పాల్గొని కోలాటాలు వేశారు. పురుషులు పంచెకట్టులో పాల్గొని శ్రీరాముని భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని శ్రీరాముని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని శ్రీనుబాబు నడిపించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సభ్యులు ఎంఎస్‌రెడ్డి, అయిలయ్య, కెకె రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు, నాయకులు భండారి వరప్రసాద్, కూర కోటేష్, మూల పురుషోత్తం రెడ్డి, పార్వతి కిరణ్, విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌గుప్త, సభ్యులు మాడిశెట్టి సుదర్శన్, సురేందర్, కనుకుంట్ల స్వామి, నాంపల్లి రమేష్, గర్రెపల్లి వెంకన్న, రేపాల ఉమాదేవి, రావికంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు తిలకించే విధంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద విశ్వహిందూ పరిషత్తు సభ్యులు పెద్దస్క్రీన్ ఏర్పాటు చేసి అయోధ్యలో జరుగుతున్న వేడుకలను చూసేవిధంగా చేశారు. సోమవారం రాత్రి పట్టణంలోని ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించిన శ్రీరామున్ని పూజించారు.

# గద్దలపల్లి పిహెచ్‌సి లో సదరం క్యాంపు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఈ సదదరం క్యాంపులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 243మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సదరం క్యాంపులోఎక్కువమంది పక్షవాతం వచ్చిన వారు హాజరైయ్యారని డాక్టర్ మంద సృజన్ తెలిపారు. ఈ క్యాంపు తిరిగి 6నెలల తరువాత మళ్లీ నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు.

# బిట్టుపల్లి గ్రామంలో బాల రాముని ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరాముని విగ్రహప్రతిష్టాప వేడుకల్లో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వారిచే బాల రాముని ప్రతిష్ట వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీరామ జయరామ నామస్మరణతో భక్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి గ్రామ కమిటీ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెలన్నీ పండుగా వాతవరణం

## -ఆలయాల్లో ప్రత్యేకపూజలు-శోభయాత్రలు
## -భక్తులకు అన్నదాన కార్యక్రమాలు

కోనరావుపేట,ప్రభాతవార్త:

అయోధ్యలో శ్రీ బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన పురస్కరించుకోని మండలంలోని పల్లెలన్నీ జై శ్రీరాం నినాదంలో మార్మోగినాయి.సోమవారం మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామాస్వామి ఆలయం, నాగారం శ్రీ కోదండరామస్వామి ఆలయంతో పాటు సుద్దాల,ధర్మారం, వట్టిమల్ల, కోనరావుపేట, నిజామాబాద్, కనగర్తి,పల్లిమక్త,మర్తనపేట గ్రామాల్లో శ్రీరాముల చిత్ర పటాన్ని ఊరేగింపుగా పురవీధులు గుండా ఊరేగించారు. స్వామి వారికి మంగళహారులతో భక్తులు స్వాగతం పలికారు. అంతకుముందు గ్రామాల్లో అంజనేయ ఆలయాల్లో శ్రీ రాముల చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటి ఎదుట ఆయోధ్యలో శ్రీ



బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన టీవీల ద్వారా భక్తులు విక్షించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయాల ప్రాంగణంలో భక్తజనానికి అన్నదాన కార్యక్రమంతో పాటు ఆయోధ్య నుంచి వచ్చి స్వామి వారి చిత్ర పటం,అక్షింతలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీకుమార్, సర్పంచ్ ఉపుల దేవలక్ష్మి,ఎంపీటీసీ కాశవేణి మమత, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్,నాయకులు కాశవేణి మహేష్ యాదవ్, కచ్చకాయల మహేష్, ఉప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెస్ బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

కోనరావుపేట,ప్రభాతవార్త:



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సెస్ బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు కోనరావుపేట సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం తెలిపారు. సోమవారం మండలంలోని కొలనూర్,మర్తనపేట, ధర్మారం,మల్కాపేట గ్రామాల్లో సెస్ బకాయిల బిల్లులు వసూల్‌కు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్‌నకు కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. అందుకే సెస్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నాణ్యమైనా విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. కానీ కొందరు కరెంట్ బిల్లులు కట్టకుండా సెస్‌కు సహకరించడం లేదన్నారు. అందుకే ప్రతి రోజు కొన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసి, మొండి బకాయిలను వసూల్ చేస్తున్నామన్నారు. సెస్ అధికారులకు వినియోగదారులు సహకరించినప్పుడే, నాణ్యమైన కరెంట్ సరఫరాతో పాటు మెరుగైనా సేవలందించగలమన్నారు. బకాయిలు ఉన్న వినియోగదారులు ఈ డ్రైవ్‌లో సహకరించి, బిల్లులు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో కరెంట్ కనెక్షన్ కట్ చేయడం జరుగుతుందని వైకుంఠం తెలిపారు. ఆయన వెంట ఆయా గ్రామాల హెల్పర్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన తహాశీల్దార్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ముత్తారం, పోతారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తహాశీల్దార్ బి.రాజేశ్వరి సోమవారం సందర్శించారు. కలెక్టర్ ఆదేశాలతో ముత్తారం, పోతారం ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తహాశీల్దార్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన తహాశీల్దార్ బండి రాజేశ్వరి 10వ తరగతి విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యి, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం హెడ్మాస్టర్ పద్మాదేవితో మాట్లాడారు. ఒక అమ్మాయి స్కూల్‌కు రావడం లేదతని హెడ్మాస్టర్ తహాశీల్దార్‌కు తెలపగా, తహాశీల్దార్ వెంటనే ఆ విద్యార్థిని అనవేన అనుష ఇంటికి వెళ్లారు. తల్లి రాజేశ్వరితో మాట్లాడి తదుపరి రేపటి నుంచి అమ్మాయిని స్కూల్‌కు పంపించాలని సూచించారు

# వైభవంగా శ్రీ సీతారామస్వామి గరుఢసేవా మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శ్రీ సీతారామస్వామి గరుఢసేవా మహోత్సవం సోమవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగింది. అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజల అనంతరం ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గరుఢసేవపై పురవీధుల గుండా ఊరేగించారు. గరుఢసేవా మహోత్సవం పురస్కరించుకుని టపాసులు పేల్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి గరుఢసేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కమిటీ దగ్గరుండి గరుఢసేవా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మద్దుట్లలో శ్రీరాములవారి పాదుకుల ప్రతిష్ట

మల్యాల, ప్రభాత వార్త:



అయోధ్య నుండి పాదయాత్ర ద్వారా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ తీసుకోవాల్సిన శ్రీ రాములవారి పాదాలను మండలంలోని మద్దుట్లలో సుంచుల రామచంద్రంకు చెందిన 5 గుంటల స్థలంలో ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో స్థలదాత రామచంద్రం విజయతోపాటు స్థానిక సర్పంచ్ కల్లెటి మల్లమ్మ, మైకాల మహేష్, రమేష్, భూమయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్యాల సిఐ గా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి. దామోదర రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత వారం రోజుల క్రితమే సిఐ కోటేశ్వర్ బదిలీ కాగా కరీంనగర్ సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న దామోదర్ రెడ్డిని మల్యాల సిఐ గా బదిలీ చేశారు. కాగా దామోదర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మల్యాల ఎస్ఐ తీగల అశోక్, రెండవ ఎస్ఐ కుమారస్వామిలు సిఐ ని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు తీసుకవచ్చిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

**- రికార్డు స్థాయిలో రూ.40,232కోట్ల పెట్టుబడులు**

**- హైదరాబాద్‌లో ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తొలిసారి దావోస్ వేదికగా ఒకే సారి రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకవచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు రికార్డు సృష్టించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత అనేక సార్లు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రభుత్వం పక్షాన వెళ్లిన మంత్రులు ఏనాడు కూడ ఇంత పెద్దమొత్తంలో పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకరాలేక పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నెలరోజు ల్లోనే దావోస్‌లో జరిగిన 54 వరల్డ్ ఎకనామికల్ ఫోరంలో రాష్ట్రం నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలసి పాల్గొన్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వివిధ ప్రపంచ స్థాయి సంస్థలతో కలసి ఒప్పందాలు రూ.40,233 కోట్ల పెట్టుబడులు సాధించిన శ్రీధర్‌బాబు దావోస్‌తో ఈ సారి తెలంగాణ నుండి సాదీలోని జెడ్డాలో ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ సెడ్కో కెపిటల్స్ ప్రతినిధులతో జెడ్డా ఛాంబర్స్‌తో కీలక బేటిలు నిర్వహిచారు. అదేవిధంగా ఆహార ఉత్పత్తుల దిగ్గజమైన సవోలా గ్రూప్ సీఈవోతో మంత్రి శ్రీధర్‌బాబు కీలక చర్చలు జరిపి రాష్ట్రానికి అనేక రకాలుగా పెట్టుబడులు తీసుకవచ్చారు. అదేవిధంగా దావోస్‌లో ఆదాని గ్రూపు చైర్మన్ గౌతమ్ ఆదానితో యుఎస్ ఆధారిత థెరప్యూటిక్స్ కంపెనీ బిల్డింగ్ సిఇవో శ్రీరాం కోసూరి, సిస్ట్రా సిఈవో పియర్ వెర్జాట్‌తో పాటు పలు కంపెనీల సిఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు తనదైనశైలీలో చర్చలు జరిగిన తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ తీసుకవచ్చారు. విదేశీ పర్యటనను ముగించుకుని సోమవారం హైదరాబాద్‌కు చేరుకున్న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో పెద్దపల్లి జిల్లా డిసిసి అదికార ప్రతినిది మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్‌తో పాటు పలువురు ఉన్నారు.



# కొండగట్టులో మారుమోగిన శ్రీరామ నామస్మరణ



**మల్యాల, ప్రభాత వార్త:** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ జరిపి అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో సీతారాముల వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రామనామ కీర్తనలు, భజనలు ఘనంగా నిర్వహించారు. కాగా అయోధ్యలో శ్రీరాములవారి ప్రతిష్ట వేడుకలను మండలంలో ఊరువాడ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పలు పాఠశాలలో విద్యార్థులు భారీ ఎత్తున వేషాధనలతో జై శ్రీరామ్.... నామస్మరణలతో మారుమోగించారు. మార్కండేయ గుడి, అంగడి బజార్ మఠం, ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరిపారు.



# అట్టపెట్టెలతో అయోధ్య రామ మందిరం నిర్మాణం

**- బండపల్లి చిన్నారి విద్యార్థి అద్భుతం**

**చందుర్తి, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన అయోధ్య రామ మందిరం ప్రారంభం కార్యక్రమాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థి అంబాల శశాంత్ అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని సోమవారం అట్ట పెట్టెలతో నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. రెండు రోజుల నుంచి కష్టపడి ఈ రామ మందిరాన్ని నిర్మించినట్లు తల్లిదండ్రులు అంబాల విజయ్, నళినీలు తెలిపారు. సోదరుడు రిశాంత్ కూడా సహకారం అందించినట్లు తెలిపారు. ఈ రామ మందిరానికి లైట్లను కూడా అమర్చారు. అట్ట పెట్టెలతో నిర్మించిన రామ మందిరం ఆకర్షణగా నిలిచింది. అట్ట పెట్టెలతో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన విద్యార్థి శశాంత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృత్ లాల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



# ప్రజ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రజల అర్జిలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ముందు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా



ఫలితాల సాధన దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సిహెచ్.మధుమోహన్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**- అదనపు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలు సమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.సోమవారం రోజున ఐడివోసిలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఆర్జీలను స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఆర్జీలను స్వీకరించి,వాటిని పరిశీలించి పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు.భూ సంబంధం,వ్యక్తిగత సమస్యలపై ఆర్జీలు రావడం జరిగాయని,ఈ ప్రజావాణిలో 11 ఆర్జీలు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్,ఆర్డీవోలు నరసింహమూర్తి,రాజేశ్వర్,ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్




శ్రీనివాస్,జెడ్పి సిఈవో రఘువరన్,కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతురావు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 120 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 120 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 17, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 10, శంకరపట్నం తహసిల్దార్ కార్యాలయానికి 7 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 86 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డిఓలు కె.మహేశ్వర్, రాజు, కలెక్టరేట్ ఎఓ సుధాకర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364